పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 90 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 01-7-2026 పేజీలు 12 వెల 5/-



# కేసీఆర్‌ను బయటకు రానివ్వొద్దు..

## చిన్నపిల్లలనూ తాగుబోతులను చేసిన ఘనత ఆయనదే

### రైతు భరోసా నిధుల విడుదల సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 30 : మీడియా టుడే**
సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అరుంధతి సినిమాలో రాక్షసుడి లాంటివారని, ఫాంహౌస్‌లో బంధించిన ఆ పశుపతిని మళ్లీ బయటకు రానివ్వొద్దని అన్నారు. పాపాల భైరవుడిని ఫాంహౌస్ కే పరిమితం చేయాలని వ్యాఖ్యానించారు. మంగళవారం రైతుభరోసా నిధుల విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "కేసీఆర్ చెప్పిన కాశీ మజిలీ కథలు విన్న తర్వాతే తెలంగాణ ప్రజలు ఓడించి ఫాంహౌస్‌కు పరిమితం చేశారు. ఇప్పుడు చిన్న రాక్షసులు కేటీఆర్, హరీశ్‌రావు బయలుదేరి ఊరూరా తిరుగుతూ.. కేసీఆర్ మళ్లీ రావాలని, ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే.. భార్యాభర్తలు మాట్లాడుకునే ఫోన్లు కూడా వింటాడు. ఎవరినీ ప్రశాంతంగా సంసారం కూడా చేసుకోనివ్వడు. పెళ్లాం మొగుడు మాట్లాడుకునే మాటలు వినటానికి సిగ్గుండాలి. తాను, తన భర్త మాట్లాడుకునే మాటలు కూడా విన్నారంటూ సొంత బిడ్డ కూడా చెప్పింది. ఇంకా ఆ బతుకు ఎందుకు? ఎండ్రీన్ తాగి బావిలో పడి చచ్చిపోయినా తప్పులేదు" అని సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనలో అన్ని సంస్కృతులు నాశనమయ్యాయని, తాగుడు సంస్కృతిని మాత్రమే అమలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబజార్‌లు తెస్తే.. కేసీఆర్ బెల్టు బజార్‌లు తెచ్చారని ఆరోపించారు. చిన్న పిల్లలను కూడా తాగుబోతులుగా తయారుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఒకరిని మించి మరొకరు అబద్ధాలు చెబుతున్నారని, ఈ విషయంలో వారు కేసీఆర్‌ను మించిపోతున్నారని తెలిపారు. కేటీఆర్, హరీశ్‌రావు మాటలను ప్రజలు నమ్మరన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రుణమాఫీ చేయరని, ధాన్యం సహా ఇతర ఏ పంట ఉత్పత్తులనూ కొనరని, రైతులతో సహా ఎవరికీ ఏమీ ఇవ్వరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లాంటి తప్పులను తమ ప్రభుత్వం చేయదని, ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపైనే ఉందని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్, రెండో దశ మెట్రో, రీజినల్ రింగురోడ్డు లాంటి పనులు చేద్దామన్నా, 5వేల పోలీస్ ఉద్యోగాలు ఇద్దామన్నా కేసీఆర్ కుటుంబం వద్దంటోందని తెలిపారు. అయితే బీఆర్ఎస్ నేతలు పొర్లుదండాలు పెట్టినా ఈ అభివృద్ధి పనులు ఆపేదిలేదని స్పష్టం చేశారు. 'ముఖ్యమంత్రి కుర్చీ నుంచి దిగిపోవాలని, రాజీనామా చేయాలని నన్ను డిమాండ్ చేస్తున్నారు. మీరు అనగానే దిగిపోవడానికి ఇది మీ అయ్య జాగీరా? మీ తాత జాగీరా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# నా చొరవ వల్లే ఇంటి దొంగలు బయటపడ్డారు

## చోరీ నిర్వాకం నా అసిస్టెంట్ టిన్నూదే

## రామాలయంలో విరాళాల చోరీపై 'సిట్'తో ట్రస్ట్ పెద్ద చంపత్ రాయ్

**లఖ్‌నవూ, జూన్ 30 : మీడియా టుడే**
అయోధ్య రామ మందిరంలో కానుకల చోరీ కేసు దర్యాప్తులో 'సిట్' దూకుడు పెంచింది. రామాలయ ట్రస్ట్ చైర్మన్ చంపత్ రాయ్‌ను సిట్ అధికారులు మంగళవారం దాదాపు మూడు గంటలపాటు విచారించారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా తాము గుర్తించిన అంశాలను ఆయన ముందుపెట్టి, వివరణ తీసుకున్నారు. కానుకల లెక్కింపు కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటం, సొమ్ముల గణన నుంచి బ్యాంకులో వాటిని జమ చేసేదాకా.. బహుళ స్థాయుల్లో పనిచేస్తున్న వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉండటం వంటి అంశాలపై చంపత్ రాయ్‌ను సూటిగా నిలదీసినట్టు తెలిసింది. అయితే "ఉల్లంఘనల విషయం తెలియగానే నేనే ముందు స్పందించాను.



నాచొరవ వల్లే ఇంటి దొంగలు పట్టుబడ్డారు. కానుకల దుర్వినియోగంలో నాకు ప్రమేయం లేదు. నా సహాయకుడు టిన్నూ యాదవ్ నిర్వాకం ఇది" అని చంపత్ రాయ్ సిట్‌తో అన్నట్లు తెలిసింది. కాగా, విచారణకు రావాల్సిందిగా ట్రస్ట్ పెద్దలు అనిల్ మిశ్రా, గోపాల్‌రావులకు సిట్ నోటీసులిచ్చింది.

# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

**వృద్ధిలో ఔషధ రంగాన్ని దాటేసిన ఏరోస్పేస్**

**రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో సువర్ణాధ్యాయం**

**రాష్ట్రంలో 1500కి పైగా ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈలు**

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం**

**ఏరోమార్ట్ హైదరాబాద్-2026 సదస్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 30 మీడియా టుడే**



తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'ఏరోమార్ట్ హైదరాబాద్-2026' అంతర్జాతీయ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడారు. "ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణే కొత్త చిరునామా. ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో ప్రపంచపటంలో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలవబోతోంది." అని స్పష్టం చేశారు.

# ఇథనాల్ కేటాయింపుల వివాదం..

## కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టేటస్ కో..



**న్యూఢిల్లీ, జూన్ 30: మీడియా టుడే**
2025-26 సరఫరా సంవత్సరానికి సంబంధించి ఇథనాల్ కేటాయింపుల విషయంలో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. బీపీసీఎల్ తరపున కేంద్ర ప్రభుత్వ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వాదనలు వినిపించారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపే అద్భుతమైన ప్రక్రియ ఫలితాలు వచ్చే ఏడాదికి స్పష్టంగా తెలుస్తాయని కోర్టుకు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. పిటిషనర్లు మొదట కర్ణాటక హైకోర్టుకు చెందిన డివిజన్ బెంచ్‌ను ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించింది. దీనికి వెంకటరమణి సమాధానం ఇస్తూ.. అక్టోబర్ 2025 నాటికే ఇథనాల్ సరఫరా ఒప్పందాలన్నీ ముగిసిపోయాయని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఇప్పుడు మళ్లీ ఈ ప్రక్రియను మొదటికి తెస్తే దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి వివాదాలు పలు రాష్ట్రాల హైకోర్టుల్లో నడుస్తున్నాయని, దీనివల్ల వేర్వేరు కోర్టులు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ కేసులన్నింటినీ ఒకే చోటికి బదిలీ చేయాలని కోరారు. అటార్నీ జనరల్ విజ్ఞప్తిని ప్రైవేట్ కంపెనీల తరపు న్యాయవాది సిద్ధార్థ్ దేవ్ వ్యతిరేకించారు. ఇదంతా కేసు విచారణను ఆలస్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నమని కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు స్టేటస్ కో ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు స్టేటస్ కో అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.

## భారత ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్ బాధ్యతలు

**న్యూఢిల్లీ, జూన్ 30: మీడియా టుడే**



భారత సైన్యానికి కొత్త బాస్ వచ్చారు. 31వ సైన్యాధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మీకి 40 ఏళ్లకు పైగా విశిష్ట సేవలందించి రిటైర్ అయిన జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సీవోఏఎ?స)గా ఆయన బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేశారు. జనరల్ ధీరజ్ సేథ్ ఖడక్‌వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) పూర్వ విద్యార్థి. ఈ ఏడాది ఏప్రిల్ 1న ఆర్మీ చీఫ్‌గా నియమితులు కావడానికి ముందు ఆయన పుణె కేంద్రంగా ఉన్న సదరన్ కమాండ్‌కు నేతృత్వం వహించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

# ఖనిజాల గని ఏపీ..

**62 వేల చ.కి.మీ. పరిధిలో మినరల్ మ్యాపింగ్**

**125 రకాల ఖనిజాలు లభ్యమయ్యే ప్రాంతాలున్నాయి**

**సీఎం చంద్రబాబుకు గనుల శాఖ నివేదిక**

**ఖనిజాల మార్కెట్‌పై అధ్యయనం చేయాలి: సీఎం**

**అమరావతి, జూన్ 30 మీడియా టుడే**
రాష్ట్రంలో ఖనిజాల లభ్యత ప్రాంతాలను గుర్తించే మినరల్ పొటెన్షియల్ ఏరియా(ఎంపీఏ) మ్యాపింగ్ కీలక దశకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 62,030 చదరపు కిలోమీటర్ల పరిధిలో మినరల్ మ్యాపింగ్ చేసినట్లు సీఎం చంద్రబాబుకు గనుల శాఖ నివేదించింది. ఇందులో విలువైన 125 ఖనిజాలు లభ్యమయ్యే ప్రాంతాలు ఉన్నాయని వివరించింది. మంగళవారం క్యాంపు కార్యాలయంలో గనులశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మినరల్ మ్యాపింగ్‌పై సీఎంకు ఆ శాఖ నివేదిక సమర్పించింది. దీనిప్రకారం క్రిటికల్, స్ట్రాటజిక్ మినరల్స్‌కు సంబంధించి 48, అధికవిలువ కలిగిన బల్క్ మినరల్స్‌కు సంబంధించి 47, మరో



30 అతివిలువైన ఖనిఖాలు లభ్యమయ్యే మినరల్ పొటెన్షియల్ ఏరియాలు ఉన్నాయి. డైమండ్, లైమ్‌స్టోన్, బెరైటీస్, ఐరన్‌ఓర్, బాక్సైట్, బంగారం, మాంగనీస్, గ్రాఫైట్, లిథియం తదితర ఖనిజాల లభ్యప్రాంతాలున్నాయని నివేదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఖనిజాల మార్కెట్‌పై నిపుణులతో అధ్యయనం చేయాలని ఆదేశించారు. జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద బంగారంనిల్వలు ఉన్నాయని, మిగతా బ్లాక్‌లు కూడా గుర్తించి అధ్యయనం చేయాలన్నారు. ఏపీ టైటానియం స్ట్రాటజిక్ మెటీరియల్ మిషన్(ఏపీ-టీఎస్ఎమ్ఎమ్)పై గనుల శాఖ ప్రజెంటేషన్ ఇచ్చినా, దానిపై పూర్తి చర్చజరగలేదు. జొన్నగిరి మైనింగ్‌లో ఈ ఏడాది 400 కేజీల మేర పసిడి రావొచ్చని అధికారులు చెప్పారు. పేదలకు లబ్ధి చేకూర్చే ఉచిత ఇసుక పంపిణీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

# యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి

**చైర్మన్‌గా ప్రముఖ ఫార్మా కంపెనీ ఎంఎస్ఎన్ సీఎండీ మన్నె సత్యనారాయణరెడ్డి**

**సభ్యులుగా 10 మందికి అవకాశం**

**ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయ రాజం, తూళ్ల విజయేందర్‌కు చోటు**

**బోర్డులో వంశపారంపర్య ధర్మకర్త, ఏడుగురు ఎక్స్‌అఫీషియో సభ్యులు**

**యాదాద్రి, హైదరాబాద్, జూన్ 30 మీడియా టుడే**
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలిని (ట్రస్టుబోర్డు) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రముఖ ఔషధాల తయారీ కంపెనీ ఎంఎస్ఎన్ గ్రూప్ చైర్మన్, ఎండీ మన్నె సత్యనారాయణరెడ్డి బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. ట్రస్టుబోర్డులో పది మంది సభ్యులు, మరో ఏడుగురు ఎక్స్‌అఫీషియో సభ్యులు ఉంటారు. గడ్డం వినోద్ వెంకటస్వామి (బెల్లంపల్లి ఎమ్మెల్యే), కొణిదెల సురేఖ (ప్రముఖ నటుడు చిరంజీవి సతీమణి), చిల్లప్పగారి విజయ రాజం (విజయక్రాంతి దినపత్రిక చైర్మన్ సీ లక్ష్మీరాజం సతీమణి), ఎల్‌బీ నగర్‌కు చెందిన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, తూళ్ల విజయేందర్ (దేవేందర్‌గౌడ్ కుమారుడు), నల్లగొండ జిల్లాకు చెందిన వ్యాపారవేత్త గుండు మల్లయ్య, కంతంనేని స్వాతి (నాట్కో ఫార్మా కంపెనీ), ఎం.రాఘవేందర్‌రావు (ఐఏఎస్ అధికారి రఘునందన్‌రావు తండ్రి), లక్ష్మీనారాయణ నాయక్ (జనగామకు చెందిన కాంగ్రెస్ నేత), వంశపారంపర్య ధర్మకర్త బి నర్సింహమూర్తిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ఎండోమెంట్స్ ముఖ్య కార్యదర్శి, ఎండోమెంట్ కమిషనర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, వైటీడీఏ వైస్ చైర్మన్, యాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్థానాచార్యులు లేదా సీనియర్ ప్రధానార్చకులు బాధ్యతలు నిర్వహిస్తారు. రెండేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఈ ధర్మకర్తల మండలి కొనసాగనుంది.

**పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలకు నిరాశ**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డులో ఈసారి పారిశ్రామికవేత్తలకు ఎక్కువగా అవకాశం లభించింది. గతంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులకు, కార్యకర్తలకు చోటు కల్పించేవారు. ఆ సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మండలి నియామకం ఉండటంతో.. గత రెండున్నరేళ్లుగా మండలి పదవులపై ఆశలు




పెట్టుకున్న అధికార పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సంప్రదింపులు జరపకుండానే ఈసారి ట్రస్టుబోర్డును ప్రకటించినట్లు సమాచారం. దేవస్థానం అభివృద్ధిలో రాజకీయ జోక్యం లేకుండా చేయటంతోపాటు, దాతల నుంచి నిధులను పెద్ద ఎత్తున రాబట్టేలా ఈసారి బోర్డు నియామకం జరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, 2008 నుంచి 2010 వరకు అనువంశిక ధర్మకర్త చైర్మన్‌గా ట్రస్ట్‌బోర్డు కొనసాగింది. సవరించిన కొత్త చట్టం ప్రకారం ఈసారి చైర్మన్ పదవికి కూడా ప్రభుత్వమే నియామకం జరిపింది.

# భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే రాజకీయాలు చేస్తా

**ట్రిపుల్ ఐటీలో 65% స్థానిక విద్యార్థులు - మహబూబ్ నగర్‌కు గర్వకారణం**

**ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో రికార్డు -- 100% నగరంలో, 94% జిల్లాలో**

**విద్యా విప్లవం వైపు మహబూబ్ నగర్ -- శతశాతం లక్ష్యంతో ముందుకు**

**బాసర కంటే మహబూబ్ నగర్ ఐఐటీ కటాఫ్ ఎక్కువ**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:** చిల్లరమల్లర రాజకీయాల కోసం రాజకీయాల్లోకి తాను రాలేదని, కేవలం భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే రాజకీయాలకు వచ్చానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటీ కాలేజీ లో 65శాతం మన ఉమ్మడి మహబూబ్ నగర్ బిడ్డలే ప్రవేశాలు పొందారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం ? 600 కోట్లు మంజూరు చేయించుకొచ్చిన దానికంటే కూడా ఇది తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. గత ఏడాది చాలా తక్కువ మంది ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందారని దానిని దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా మన మహబూబ్ నగర్ బిడ్డలే అధికంగా ఐఐఐటీ కళాశాలలో సీట్లు పొందాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా విద్యార్థులకు క్యూఆర్ కోడ్ తో తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించి, శతశాతం కార్యక్రమం ద్వారా సొంత నిధులతో నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా వాలంటీర్లను నియమించడం జరిగిందని, వారు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు మన మహబూబ్ నగర్ విద్యార్థులు సాధించారని ఆయన చెప్పారు. ఈ విజయానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యా వాలంటీర్లు మరియు మేము చూపించిన ప్రత్యేక శ్రద్ధ కూడా ఒకటి అని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన విద్యార్థులకు 45 రోజులపాటు ఐఐఐటీ లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అందుకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి, 170 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని ఆయన చెప్పారు. ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో జిల్లా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందేలా "శతశాతం" కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యజ్ఞం లా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు అదనపు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. మహబూబ్ నగర్‌లో 100 శాతం ఫలితాలు నమోదు కాగా, జిల్లాలో అది 94 శాతం మేరకు రావడం ఆనందకరమని, గర్వకారణమని అన్నారు. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమని కొనియాడారు. ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి దరఖాస్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి సుమారు 33 వేల వరకు చేరిందని, గత ఏడాది 19720 మాత్రమే దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఇది జిల్లాలో విద్యాపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అలాగే డిగ్రీ కళాశాలలలో కూడా మంచి ఫలితాలు నమోదవుతు న్నాయని, చాలా మంది యువత క్యాంపస్ సెలక్షన్ లలో ఉద్యోగాలు పొందుతున్నారు అని ఆయన చెప్పారు. గత సంవత్సరం వచ్చిన 3 ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి విద్యాస ంవత్సరం పూర్తి కావడం జరిగిందని, అక్కడ 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు . మొత్తం విద్యా వ్యవస్థలో ఇది ఒక గొప్ప మార్పు కనిపిస్తుందని, ఈ మార్పుకు తమతో పాటు డిఇఓ నుంచి క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉపాధ్యాయుడి వరకు అందరి కృషి దాగి ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వంలో విద్యా రంగంలో పలు సంస్కరణలు అమలవుతూ, గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, సిజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కార్పొరేటర్ మజ్జీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**58వ డివిజన్ చింతలకుంట కాలనీలో బీఎల్ఓ అధికారులతో కలిసి పరిశీలనలో**

**బీజేపీ బీఎల్ఏ--2 ఇంద్రావత్ రవి నాయక్**



**హైద్రాబాద్: బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూన్ 30,**
భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ బీఎల్ఏ--2, మాజీ కార్పొరేటర్, మీర్‌పేట్ జనరల్ సెక్రటరీ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. సోమవారం 58వ డివిజన్ పరిధిలోని చింతలకుంట కాలనీలో ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభమైన 212, 218 పోలింగ్ బూత్‌లను ఆయన సందర్శించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ అధికారులు భాస్కర్, సరోజలతో కలిసి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. ంద్రావత్ రవి నాయక్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు .బీఎల్ఓ అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**జొన్నల కొనుగోలు చేయాలని రైతులతో కలసి ధర్నా - అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కలెక్టరేట్‌ను వీడేది లేదు.**

**మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి.- జొన్నలు కొనకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు: హెచ్చరిక.**



**మెదక్ జిల్లా మీడియాటుడే జూన్ 30**
జొన్నలు పండించిన రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కలెక్టరేట్‌ను వీడబోమని, ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు చేపట్టి రైతుల తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని దంతేపల్లి, కాట్రియల, పర్వతాపూర్, కిషన్ తండా, జామ్లా తండా గ్రామాలకు చెందిన రైతులు జొన్నల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి రైతులతో కలసి ధర్నా నిర్వహించి సంఘీభావం ప్రకటించారు. జొన్నలను కొనుగోలు చేసిన అనంతరం మట్టి పెల్లలు ఉన్నాయనే కారణంతో మార్క్‌ఫెడ్ అధికారులు తిరిగి వెనక్కి పంపడాన్ని నిరసిస్తూ రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికే కొనుగోలు చేసిన జొన్నలను నాణ్యత పేరుతో, మట్టి పెల్లలు ఉన్నాయనే సాకుతో తిరిగి రైతులకే అప్పగించడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలియజేసినట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ అధికా రులు జొన్నలను తిరిగి పంపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. జొన్నల కొనుగోలుపై అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కలెక్టరేట్ కార్యాలయం నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి జొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తూ రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఏడాది జొన్న పంట సాగు చేసిన రైతులు మార్కెట్‌లో సరైన ధర లేక, ప్రభుత్వ కొనుగోళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మట్టి పెల్లలు ఉన్నాయనే కారణంతో జొన్నలను తిరస్కరించడం సమంజసం కాదన్నారు. గతంలో మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, అదే విధంగా జొన్నలను కూడా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జొన్నల కొనుగోలులో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం మార్క్‌ఫెడ్ డిఎం, బాలకృష్ణ డిఆర్ఓ అంబదాస్ జొన్నలు కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ.మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చౌదరి. సుప్రభాత రావు,రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి చరిత, బిఆర్ఎస్, నాయకులు ఎస్కే అహ్మద్. ఉమామహేశ్వర్, శ్యామ్,స్మోకింగ్, నవీన్,దోమకొండ శ్రీను,అస్నుద్దీన్, విజయ భాస్కర్ రెడ్డి సత్యపాల్, కిషన్ బాబు సంతోష్ శ్రవణ్ గౌడ్ మహేష్ శ్రీకాంత్, నర్సింగరావు, మెదక్ పట్టణ నాయకులు లింగారెడ్డి, ప్రభు రెడ్డి,మోచి. కిషన్, ఇందాద్,సాయి,కిరణ్,ఎంబీపూర్ మహేష్,స్వామి నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా భూ హక్కులకోసం రీసర్వే

**భూ క్రయవిక్రయాల్లో మ్యాపులను అప్డేట్ చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**
పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మంగళవారం శివంపేట్ మండలం లోని బీక్యాతాండ లో ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భూభారతి భూముల రిసర్వే గ్రామసభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ,ఆర్డీవో ఎడి సర్వే ఎంపీడీవో గ్రామ సర్పంచ్ తో కలిసి పాల్గొన్నరూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..శివంపేట మండలం 1946 సంవత్సరంలో రిసర్వే అయిందని, అప్పటి నుంచి చాలా సమస్యలు ఉన్నాయన్నారు. భూమి క్రయవిక్రయాల్లో మ్యాపులను కూడా అప్డేట్ చేయాలన్నారు.గ్రామాల్లో భూ నక్షల్లో సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారం కోసమే భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎ . కిషన్,, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నేటి BLA లే కీలకం అని వెల్లడించిన TPCC సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూన్ 30**



TPCC తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో దీూూ, కాంగ్రెస్ పార్టీ నేతల సమావేశం జెరిగింది ఈక్రమానికి మహేశ్వర నియోజకవర్గం దీూూ ల ఇంచార్జి, జూఎఎ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి హాజరై రాబోయే ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ఓట్ల సవరనపై ప్రతి ఒక్కరు అప్రమతంగా ఉండాలని కస్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని (ఖూ= ) కిచన్న గారి లక్ష్మా రెడ్డి గారు తెలిపారని. దీపా వాక్యాణించారు ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
మిడ్జిల్ మండలంలో నిర్వహించిన ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్య సిబ్బందితో మాట్లాడి టీకాల కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు.మిడ్జిల్ మండలంలో పాడి పరిశ్రమపై అధిక సంఖ్యలో రైతులు ఆధారపడుతూ, పాల ఉత్పత్తి గణనీయంగా జరుగుతున్న నేపథ్యంలో కొత్త పశువైద్య ఉపకేంద్రాల ఏర్పాటు అవసరంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రతిపాదనల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మండల పశువైద్యాధికారి డాక్టర్ శివరాజ్‌ను కలెక్టర్ పశువైద్య సేవలు, మండలంలో పశుసంవర్ధక రంగం పరిస్థితి, పాల ఉత్పత్తి పెంపునకు చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో పశుసంవర్ధక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు.ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్, మల్లాపూర్, వేముల గ్రామాల్లో మూడు నెలలు నిండిన ప్రతి పాడి పశువుకు, దుక్కి దున్నే పశువుకు ఉచితంగా టీకాలు వేశారు. ఒక్కరోజే మొత్తం 564 పశువులకు టీకాలు అందించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, పని సామర్థ్యం దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని వివరించారు. అలాగే చర్మంపై, నోటిలో బొబ్బలు ఏర్పడి పుండ్లుగా మారడం వల్ల పశువులు మేత, నీరు తీసుకోకుండా బలహీనపడి మృత్యువాత పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు.మూడు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకా వేయించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్, పశువైద్య సిబ్బంది నర్సింహ, శ్రీనివాస్, పాండు, గోపాలమిత్రలు నరసింహ, వేణుగోపాల్, రామకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షునిగా గటడి ఆనంద్

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూన్ 30 :** ఆర్మూర్ పట్టణంలో శ్రీ సోమవంశ సహస్రర్జున క్షత్రియ సమాజ్ ఖత్రి కులస్తులు ఎక్కువగా నివాసం ఉంటారు. పట్టణంలో గల అతిపెద్ద కులాలలో ఒకటిగా క్షత్రియులను పరిగణిస్తారు. అంత పెద్ద సమాజానికి అతి చిన్న వయస్సులో ప్రముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త గటడి ఆనంద్ అత్యధిక మెజారిటీతో క్షత్రియ సమాజ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. పట్టణంలోని చిన్న బజార్ వద్ద గల శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో 28 జూన్ ఆదివారము నాడు జరిగిన ఎస్ ఎస్ కే సమాజ్ త్రై వార్షిక ఎన్నికలలో గటడి ఆనంద్ కు 631 ఓట్లు వచ్చినవి. తన ప్రత్యర్థి పై 226 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. తన విజయం ప్రజల విజయమని సమాజ సేవకు, కట్టుబడి సమాజాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. క్షత్రియ సమాజ్ ఎన్నికలలో ఘన విజయం సాధించినందుకు ఆనంద్ కి అభినందనల వెల్లువ కొనసాగుతుండటంతో, ఈ అభిమానాన్ని మరిచిపోనని సమాజ సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. గటడి ఆనంద్ న్యాయవాదిగా చేస్తున్న సేవలుపేద కుటుంబం నుండి వచ్చిన గటడి ఆనంద్ కష్టపడి చదివి న్యాయస్థానంలో పట్టా పొంది ఆర్మూర్ బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకొని న్యాయవాదిగా తన జీవితాన్ని ప్రారంభించి సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సంకల్పంతో ఆర్మూర్ ప్రాంతంలోని ప్రతి ఊరిలో ప్రతి కళాశాలలో సమాచార హక్కు చట్టం సదస్సులు నిర్వహించి ఈ చట్టాన్ని ప్రజల్లో తీసుకెళ్లిన సామాజిక సేవకుడిగా గుర్తింపు ఉంది. ఎన్నో సంస్థలకు, బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా తన సేవలు అందిస్తున్నారు. తాజాగా ఎన్.పి.డి.సి.ఎల్ నిజామాబాద్ జిల్లా న్యాయ సలహాదారునిగా నియమితులయ్యారు. తన పేరు ప్రఖ్యాతులే ఆర్మూర్ క్షత్రియ సమాజ్ ఎన్నికలలో అఖండ విజయం సాధించడానికి దోహద పడిందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

## డ్రైనేజీ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు

**-వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల కాలనీవాసుల ఆందోళన**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 30 :**



ఆర్మూర్ పట్టణంలోని అన్నపూర్ణ కాలనీలోని కోటర్మూర్ 6వ వార్డులో కొత్తగా నిర్మించిన ఇండ్లకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురికి నీరు నేరుగా రోడ్డుపై ప్రవహిస్తూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రోడ్డుపై నిల్వ ఉండే మురికి నీటితో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమల, పందుల బెడద రోజురోజుకూ పెరుగుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభావం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. కొత్తగా నిర్మించిన ఇళ్లకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా నిర్మాణాలను పూర్తి చేయడం వల్ల మురికి నీరు రోడ్డుపైకి, సమీప ఖాళీ స్థలాల్లోకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోందని తెలిపారు. డ్రైనేజీ సౌకర్యం కల్పించకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారనే అంశంపై అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఘట్కేసర్ సర్కిల్ జూన్ 30**
ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. రాంపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్లను మంగళవారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ, భవన నిర్మాణాలకు ముందుగా సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రణాళిక నిబంధనలను పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇంటర్ చదువుతున్న అమ్మాయికి స్టడీ మెటీరియల్స్ అందించిన ఏకే ఫౌండేషన్

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే**



అంగోతు అంజలి అనే అమ్మాయి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నది,తండ్రి లేదు,తల్లి కష్టం చేస్తూ కూతురిని చదివిస్తున్నది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వీరికిఈ విద్యా సంవత్సరం మొదలైనది తనకి అకాడమిక్స్ సంబందించిన స్టడీ మెటీరియల్స్ కావాలని ఏక్. ఏ ఫౌండేషన్ సభ్యులకు తెలియజేయడం జరిగినది.అట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి అంజలి కి అవసరమైన మెటీరియల్స్ అన్ని అందించి,కష్టపడి చదివి డాక్టర్ కావాలనే తన కలని నిజం చేసుకోవాలని,పేదరికం దానికి అడ్డు కాదు అని ఏక్.ఏ ఫౌండేషన్ సభ్యులు మరియు ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు అండగా ఉంటారని ధైర్యంగా చదువుకోవాలని చదువుకు సంభందించి ఏ అవసరం ఉన్నా ఫోన్ చేయాలని, ఏకే.ఏ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకి ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని ఎంతో మంది నిరుద్యోగ యువతకి ఉద్యోగావాకాశాలు కల్పిస్తూన్నాము అని, ఏకే లీగల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తూన్నాము అని గుర్తు చేసిన ఫౌండేషన్ సభ్యులు గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, మెగావత్ ముని నాయక్, రావుల రాము యాదవ్,మేకల శివ యాదవ్,నడ్డి శంకర్ యాదవ్,కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్,రాచమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ బోధన పై సబ్ కలెక్టర్, ఏసిపికి మెమొరం అందజేత

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 30 :**



ఆర్మూర్ పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు కలిసి భరత్ చంద్ర స్కూల్ లో తల్లి తండ్రుల మరియు విద్యా శాఖ అనుమతి లేకుండా హిందూ పిల్లలకు ప్రిన్సిపాల్ అమీర్ ఉర్దూ, కల్మ మరియు నమాజ్ నేర్పించడం జరిగింది. కావున భరత్ చంద్ర స్కూల్ ప్రిన్సిపాల్, యాజమాన్యం పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ అల్లపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, ఉపాధ్యక్షులు ప్రేమ్, సహ కార్యదర్శి కరణ్, బజరంగ్ దళ్ ప్రముఖ్ ప్రవీణ్, సాయి, అరవింద్ కార్యకర్తలు పాల్గొని మెమోరండం ఇవ్వడం జరిగింది.

## కరీంనగర్ డిపో నుండి ఉదయం 6:20 నిముషాలు దాటిన హుస్నాబాద్ కు బస్సు కరువు

### హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపే మల్లేష్



చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 30
మంగళవారం రోజు కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లేందుకు ఉదయం5:00 గంటల తర్వాత 6:20 దాటిన కూడ బస్సు లేక ప్రయానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు ప్రతిరోజూ బస్టాండులో ప్రయాణికుల పరిస్థితి గమనించి డిపో మేనేజర్ స్పందించి 5:00గంటల తర్వాత బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలనీ ప్రతి రోజూ హుస్నాబాద్ నుండి తెల్లవారు జామున 4:00 గంటలకు కరీంనగర్,వరంగల్, జనగాం హుజురాబాద్ పస్టు బస్ నడిపించాలనీ హుస్నాబాద్ నుండి తెల్లవారు జామున 4:00గంటలకు హైదరాబాద్ కు బస్ సర్వీస్, రాత్రి పూట చివరి బస్ 10:00 కరీంనగర్,వరంగల్, జనగాం హైదరాబాద్ నడిపించేదుకు కృషి చేయాలని గడిపె మల్లేశ్ డిఎం ను విజ్ఞప్తి చేశారు.

## ఆర్మూర్ ట్రాఫిక్ పోలీసుల నిస్వార్థ సేవ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 30 :**



ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తాలో డివైడర్ దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఆర్మూర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి జేసీబీ వాహనాన్ని ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సిబ్బంది స్వయంగా పర్యవేక్షణలో దెబ్బతిన్న డివైడర్ భాగాలను తొలగించారు. పనులు జరుగుతున్న సమయంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సిబ్బంది సేవాభావంతో స్వయంగా పాల్గొని విధులు నిర్వహించడాన్ని గమనించిన స్థానిక ప్రజలు ఆర్మూర్ ట్రాఫిక్ పోలీసుల తక్షణ స్పందనను, ప్రజా సేవ పట్ల వారి నిబద్ధతను అభినందించి కొనియాడారు.

# నిజాంపేట మండలంలో కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి విస్తృత పర్యటన

### విద్యార్థులకు 12 సైకిళ్లు పంపిణీ - గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత.

### పార్టీ శ్రేయస్సుకు చివరి శ్వాస వరకు కృషి చేస్తా.

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**
మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి. తిరుపతిరెడ్డి మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. నందిగామ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 12 సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు నిజాంపేట గ్రామపంచాయతీకి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. అనంతరం పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను కలిసి పరామర్శించారు.నందిగామ ప్రభుత్వ పాఠశాలలో ఇతర గ్రామాల నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తన సహకారంతో 12 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం నిజాంపేట గ్రామపంచాయతీకి తన అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.మాజీ సర్పంచ్ భర్త, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త లక్ష్మీ నర్సింలు అనారోగ్యంతో ఉండటంతో ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నస్కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంగలి మల్లెయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.చల్మెడ కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్తను



కుటుంబ సభ్యుడిలా ఆదుకుంటామని, రానున్న రోజుల్లో పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకురావడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు అందే కొండల్‌రెడ్డి, కనకరాజు, నరేందర్, ఆకుల స్వప్న రమేష్, సొసైటీ చైర్మన్ బాబురెడ్డి, మాజీ సర్పంచులు సంగు స్వామి, నారా గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యువజన అధ్యక్షుడు మావురం రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన,ఆదివాసుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

### -గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలి. -రమావత్ అంజయ్య నాయక్

### తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

### -గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా ఎన్.శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా సంజీవ్ నాయక్ ఎన్నిక.



**మహబూబ్‌నగర్, జూన్30(మీడియా టుడే):-**
గిరిజన ,ఆదివాసిలు అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకట్రామారెడ్డి భవన్ లో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా మూడవ మహాసభలు ఎన్.శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా మహాసభల ప్రారంభ సూచకంగా గిరిజన సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ:- కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గిరిజన ఆదివాసుల భూములపై వారి జీవన విధానానికి ఆధారమైన అడవులపై కన్నేసిందని అందులో భాగంగానే సహజ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ గద్దలకు కట్టబెడుతున్నాదని ఆరోపించారు. తిరగబడుతున్న ఆదివాసి గిరిజనులు తెగలపై దేశద్రోహులుగా, అసాంఘిక శక్తులుగా ముద్రవేసి అడవుల నుండి వెళ్లగొడుతున్నారని ధ్యజమెత్తారు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడ గిరిజన సంక్షేమం గాలికి వదిలేసిందని ఆరోపించారు. గిరిజనులకు జీవనోపాధి లేక దేశాంతరాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ పథకాల్లో గిరిజనులకు తొలి ప్రాధాన్యం కల్పించాలని, గిరిజన గూడెలు,తాండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని,గిరిజన విద్య, వైద్య వ్యాప్తికి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న గిరిజన సబ్సిడీ రుణాల నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బ్యాంగి బాలకిషన్ మాట్లాడుతూ;- గిరిజనులు సామాజిక ఆర్థిక రాజకీయంగా చైతన్యవంతమవుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**తెలంగాణ గిరిజన సమాఖ్య నూతన జిల్లా సమితి ఎన్నిక.**
తెలంగాణ గిరిజన సమాఖ్య మహబూబ్ నగర్ జిల్లా మూడవ మహాసభలో నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్.శంకర్ నాయక్,ఉపాధ్యక్షులుగా డి.రాజు నాయక్, జే.జగ్గానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డి.సంజీవ్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శుగా కే.రాము నాయక్, ఎం. నాగ్యనాయక్, కోశాధికారిగా వి. వెంకటేష్ నాయక్, జిల్లా సమితి సభ్యులుగా పరుష నాయక్, కృష్ణయ్య నాయక్ లతో మరో ఆరుగురు కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రైతులు, కూలీలు, కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి : జాన్ వెస్లీ

**మీడియా టుడే వలిగొండ జూన్ : 30**
రైతులు కూలీలు కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దదించేందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు స్థానిక సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఒకవైపు కూలీలు మరొకవైపు రైతులు కార్మికుల హక్కులను కాలరాస్తుందని కార్మికులకు కనీస వేతనాల్ని కల్పించేందుకు చట్టాన్ని అమలు చేసే విషయంలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో, వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేసి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించే విషయంలో ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దతించేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ కార్పొరేట్ అధిపతుల చేతుల్లో ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా పెడుతుందని దీని ద్వారా ఉద్యోగాలు కల్పన కాకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు పేదలు నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు కనీసం మూడు పూటలా తిండి తినలేని పరిస్థితులు దేశంలో దాపురించాయని ఉన్నవాడు ఉన్నవాడిగా పేదవాడు మరింత పేదవాడిగా తయారవుతున్న పరిస్థితి ఈ 12 ఏళ్ల కాలంలో పెద్ద ఎత్తున దేశం చవిచూస్తుందన్నారు. దేశంలో ఉచిత విద్య వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం విఫలమైందని విద్యా వైద్యాన్ని ప్రైవేటు కార్పొరేటు అధిపతుల చేతుల్లో పెట్టి వారు ప్రజల్ని దోచుకు తినేందుకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా వైద్యం సక్రమంగా అందే పరిస్థితులు లేవని ఇది ఈ దేశంలో పాలకులు సాధించిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయలేని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని పాలకులు ఉన్నా లేనట్టేనని వారు గద్ద దిగిపోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ రకంగా ప్రజలు చైతన్యవంతమై పాలకుల కపటనీతిని అర్థం చేసుకొని తిరగబడేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల్లో సిపిఎం ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని పాలకులను గద్దె దించేందుకు ప్రజలతో కలిసి పోరాడుతామని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ దేశ పార్లమెంట్లో 543 మంది పార్లమెంటు సభ్యుల్లో కమ్యూనిస్టులు తప్ప మిగతా వారంతా 100 వేల కోట్ల అధిపతులుగా ఉన్నారని వారంతా పేదల కోసం ఆలోచించకుండా కార్పొరేట్లు పెట్టుబడిదారుల కోసం ఆలోచిస్తూ వారి కోసం చట్టాలను ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. వీటిని ప్రజలు అర్థం చేసుకోనంతకాలం పాలకులు ప్రజలను పట్టిపీడిస్తూనే ఉంటారని పాలకుల విధానాలపై ప్రజలు తిరగబడేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో 14 కోట్ల మంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని దేశంలో ఏ పరీక్ష జరిగిన అవి లీకేజీలే జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని ఇది పాలకుల యొక్క పాలనకు నిదర్శనం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల హామీలను ఇచ్చి వాటిని అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే ఇచ్చిన హామీల అమలకై కార్యచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలను గెలిపిస్తే వాళ్లు తెలంగాణకు తీసుకొచ్చింది గుండుసున్న మాత్రమేనని వారి వల్ల తెలంగాణ ప్రాంతానికి ఒరిగిందేమి లేదన్నారు. ప్రజలు వీటన్నిటిని అర్థం చేసుకొని కేంద్ర బిజెపి మరియు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో వీర తెలంగాణ వీధి నాటకం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వందలాది మంది ప్రజలు పాల్గొని వీక్షించారు. ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, గడ్డం వెంకటేశం, బొడ్డుపల్లి వెంకటేశం, పివిఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కవిడే సురేష్, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొండే కిష్టయ్య, పైన ఉపేందర్ రెడ్డి, మంగ బాలయ్య, చెరుకు జంగయ్య, స్థానిక వార్డు మెంబర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ, దేశపాక నవనీత, పైళ్ల సరిత, పోలేపల్లి హమీద్, కాటేపల్లి వనజ, నాయకులు గుర్రం బాల్రెడ్డి, గుర్రం సత్తిరెడ్డి, పోలేపల్లి ఉప్పలయ్య, కాటేపల్లి పాండు, మంగ పాండు, కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి, జెట్ట యాదగిరి, మంగ నరసింహ,ఈతాప నగేష్, బోదాసు సోములు, తదితరులు పాల్గొన్నారు.



# గీతం విద్యార్థిని నివేదితకు గాంధీ ఫెలోషిప్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 30 :**
ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్ నకు, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎం.ఏ. ఎకనామిక్స్ విద్యార్థిని ఆర్. నివేదిక ఎంపికైంది. ఈ విషయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. న్యూఢిల్లీలోని పిరమల్ ఫౌండేషన్ అందించే, జాతీయంగా గుర్తింపు పొందిన నాయకత్వ కార్యక్రమం ఇదని, సామాజిక పరివర్తనకు కట్టుబడి ఉన్న యువతలో మార్పును ప్రోత్సహిస్తుందని వివరించారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమన్నారు. ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడేలా రూపొందించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం నాయకత్వ అభివృద్ధి, వ్యక్తిగత ఎదుగుదల, సామాజిక ప్రభావాన్ని ఏకీకృతం చేసే ఒక ప్రత్యేక వేదికను అందిస్తుందన్నారు. ఇది ఫెలోలు సమాజానికి సేవ చేస్తూ, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరిస్తూ, లోతైన ఆత్మపరిశీలన పొందేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ నకు నివేదిత ఎంపిక కావడం, సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం, గీతంలో పెంపొందించిన సానుభూతి, సేవ, శ్రేష్ఠత వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ అద్భుతమైన విజయం



సాధించినందుకు విశ్వవిద్యాలయ నాయకత్వం నివేదితను అభినందించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, సమర్థవంతమైన నాయకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచినట్టు తెలియజేశారు. అభ్యాసం, నాయకత్వం, సమాజ సేవతో కూడిన ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయాణంలో నివేదిత మరిన్ని విజయాలు సాధించాలని గీతం నాయకత్వం ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిర్మాణఐక్యతతోనేపార్టీబలంపెరుగుతుంది

## సిపిఐ(ఎం)పాలేరుడివిజన్ కార్యదర్శి బండి రమేష్

### విజయవంతమైన సిపిఐ(ఎం) మూడురోజులరాజకీయశిక్షణ తరగతులు



**నేలకొండపల్లి జూన్30 మీడియా టుడే ప్రతినిధి**

నిర్మాణం ఐక్యతతోనే పార్టీ బలం పెరుగుతుందని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. నెలకొండపల్లిలోని స్థానిక శ్రీకర గార్డెన్స్ లో పోతనబోయిన పెరుమాళ్ళ ప్రాంగణంలో జరిగిన మూడవరోజు పార్టీ పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా పార్టీ నిర్మాణం అనే అంశంపై ఆయన తరగతి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో కమ్యూనిస్టులను చెడగొట్టేందుకు అన్ని రకాల ప్రమాదాలు కళ్ళముందే ఉంటాయని, అన్నింటిని ఎదుర్కొని కమ్యూనిస్టులుగా ఉండటమే గొప్ప విషయమని ఆయన అన్నారు. కమ్యూనిస్టులుగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రోజువారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అని ఆయన అన్నారు. ప్రజల కోసం అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఎంలో పనిచేయటం గర్వకారణం అన్నారు. పాలేరు డివిజన్లో పార్టీని మరింత ఐక్యంగా ముందుకునడిపిస్తూ అగ్ర భాగాన నిలిపేందుకు మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం రెండవ క్లాసు పార్టీ కార్తవ్యాలు అంశంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ బషీరుద్దీన్ మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల సమస్యలపై అన్ని పాఠశాలలో సర్వే నిర్వహించి ఆందోళన చేయాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో వాతావరణం కలుషితమై ప్రజలు వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్లో సర్వే నిర్వహించి ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపైన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై, సంక్షేమ పథకాల అమలుకై ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ మూడు రోజులపాటు క్లాసులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన డివిజన్ పార్టీకి, క్లాసులు నిర్వహణకు సహకరించిన దాతలకు వాలంటీర్స్, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను చైతన్యవంతం చేసి రానున్న కాలంలో పాలేరు డివిజన్లో మరిన్ని ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, సుదర్శన్ రెడ్డి, మల్లెల సన్మంతరావు, ఊరడీ సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శిలు కె.వి.రెడ్డి, తోటకూరి రాజు, వడ్లమూడి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చ నర్సింహారావు, బెల్లం లక్ష్మి, రావెళ్ల సుదర్శన్ రావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, వేగినాటి మంగతాయారు, పెండ్యాల సుమతి, నందిగామ కృష్ణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, మారుతి కొండలరావు,రాసాల కనకయ్య, ఇంటూరి అశోక్, సిరికొండ ఉమామహేశ్వరి, ఎడ్ల తిరుపతిరావు,దేగల వెంకటేశ్వరరావు,బొడ్డు మధు, రాసాల నవీన్, దుగ్గి నరసింహారావు ప్రజానాట్యమండలి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, కళాకారులు శానం వీరబాబు,ఉపేందర్, సుగుణ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న సర్కార్**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

**స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే**

**క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత, ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ, ఉపాధ్యాయుడికి సన్మానం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 30**

విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందించి.. అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి.. వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు. ఈ విద్యాల యంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.



**పాఠశాల అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్తా..**

పాఠశాల పూర్వ విద్యార్థి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. పాఠశాల ఎంతో మందికి ధైర్యం ఇచ్చిందని, ఈ బడిలో సీటు రావడం చాలా కష్టంగా ఉండేదని గుర్తు చేశారు .తల్లితండ్రులకు కూడా నమ్మకం ఉందని తెలిపారు. అపుడు తమకు ఎంతో మంది ఉపాధ్యాయుల మార్గదర్శనం, సూచనలతో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు. వివిధ దేశాలు, ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. అందరూ సమానమేనని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా శాఖ ను తన వద్ద పెట్టుకొని దేశంలో మోడల్ గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. బొప్పాపూర్ స్కూల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థి గా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే దేశ, ప్రపంచ సమస్యలకు ప్రత్యామ్నాయం

**యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**

**వరంగల్‌లో మీడియా సమావేశం - అంతర్జాతీయ పరిణామాలు, కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు**

**- వామపక్ష శక్తుల ఐక్యత అవసరమని పిలుపు...**

**వరంగల్, జిల్లా బ్యూరో జూన్ 30, మీడియా టుడే.**

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే సామ్రాజ్యవాద, కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా పతనమవుతోందని, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మాత్రమే ప్రజల సమస్యలకు శాశ్వత ప్రత్యామ్నాయమని యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పేర్కొన్నారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఉన్న యంసిపిఐ(యు) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడులు జరపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందని ఆయన అన్నారు. యుద్ధాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్న అమెరికా ప్రయత్నాలు విఫలమయ్యాయని, ప్రపంచం ముందు ఆ దేశం ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం అలీన విధానాన్ని విస్మరించి అమెరికా విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే చర్యలు కొనసాగుతున్నాయని, అప్రకటిత అత్యవసర పరిస్థితిని అమలు చేస్తున్నట్టుగా పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశంలోని కమ్యూనిస్టు, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా యంసిపిఐ(యు) కృషి చేస్తోందని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా భిన్నాభిప్రాయాలతో విడివిడిగా పనిచేస్తున్న పార్టీ నాయకత్వం జూన్ 29న వరంగల్‌లో నిర్వహించిన



ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సులో తిరిగి ఐక్యమైందని చెప్పారు. ఆ సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గాదగోని రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే 23 మంది రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, 70 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో నూతన రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, మోర్తాల చందర్ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సింగటి సాంబయ్య, పెద్దారపు రమేష్, ఎన్. రెడ్డి హంసా రెడ్డి, కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రా ప్రతాప్, కర్ర రాజిరెడ్డి, మాలోతు సాగర్, మాస్ సావిత్రి, ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావు

**-ఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగ్గ వేతనం చెల్లించాలి - టిపియుఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం(టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్లసమావేశంలోమాట్లాడుతూ శంకర్‌రావు నియామకం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు సమక్షంలోజరిగినట్లు తెలిపారు. ప్రయివేట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం తమ సంఘం పోరాడుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు అప్పని శంకర్‌రావు మాట్లాడుతూ ప్రయివేట్ ఉద్యోగుల పనిగంటలు తగ్గించాలని, అదనపు గంటలు పని చేస్తే దానికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, మహిళా ఉద్యోగులకు రవాణాసౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయివేట ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘంకృషి చేస్తుందన్నారు. త్వరలోనే సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కమిటీనిఎన్నకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కోటి, సెక్రటరీరామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజా రత్నం, పట్టణ కార్యదర్శి షేక్ రాజిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు విద్యా సంస్థల కు దీటుగా నాణ్యమైన విద్య అందించాలి : నిర్మల్ కలెక్టర్




**నిర్మల్ లోకేశ్వరం మండలం:జూన్ 30, 2026**

**మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం లోకేశ్వరం మండలంలో విస్తృత పర్యటన లో భాగంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు, సృజనాత్మకత, చదువుపై ఆసక్తి పెంపొందేలా వినూత్న బోధనా విధానాలు అమలు చేయాలని సూచించారు. పలువురు విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ విస్తృత పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసీల్దార్ సూర్యారావు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌కు గర్వకారణం ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ మహమ్మద్ అజిత్‌కు IMA అవార్డు డయాబెటాలజిస్ట్, సీనియర్ ఫిజీషియన్‌గా విశిష్ట సేవలకు గుర్తింపు జూలై 1న అవార్డు ప్రదానం

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 30, మీడియా టుడే.**



వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ డయాబెటాలజిస్ట్, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ మహమ్మద్ అజిత్‌కు ప్రతిష్ఠాత్మకమైన గుర్తింపు లభించింది. మధుమేహం సహా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయనను, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (×మీూ) జిల్లా కమిటీ ఈ ఏడాది "ఉత్తమ వైద్యుడు" అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ అజిత్‌కు ప్రదానం చేయనున్నారు. వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం పట్ల వైద్య వర్గాలు, రోగులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అక్షర శక్తితో మాట్లాడిన డాక్టర్ మహమ్మద్ అజిత్, ఒక సాధారణ రైతు కుటుంబంలో పల్లెటూరిలో జన్మించి, నేడు వరంగల్ జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. అలాగే, తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులకు, తన సహచర వైద్యులకు, కుటుంబ సభ్యులకు, తనపై విశ్వాసం ఉంచిన రోగులందరికీ డాక్టర్ మహమ్మద్ అజిత్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మహమ్మద్ అజిత్‌కు ఈ అవార్డు లభించడం వరంగల్ జిల్లాకు గర్వకారణమని, యువ వైద్యులకు స్ఫూర్తిదాయకమని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# కంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో బాలికల టాయిలెట్ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 30:**

పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన బాలికల టాయిలెట్ గదిని మంగళవారం గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ఎంతో అవసరమని, ఈ టాయిలెట్ నిర్మాణం ద్వారా బాలికలకు ఉపయోగకరమైన వసతులు అందుబాటులోకి వచ్చాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర అంజవ్వ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్ దేశాయ్, సొసైటీ డైరెక్టర్ శివకుమార్ పటేల్, వార్డు సభ్యుడు భీమ్ రావు, పంచాయతీ కార్యదర్శి అంబయ్య, ఈశ్వర్, ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) మారుతి సార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# దుబాయ్‌లో గ్లోబల్ అవార్డులతో మెరిసిన ప్రతిభ తక్కడ్‌పల్లి




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 30:**

దుబాయ్‌లో నిర్వహించిన ఎడ్యుగల్ఫ్ గ్లోబల్ అవార్డ్స్ లో తెలంగాణకు చెందిన ప్రతిభ తక్కడ్‌పల్లి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆమె గ్లోబల్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ గ్లోబల్ ఇన్‌స్పైరింగ్ ఉమెన్ విభాగాల్లో గ్లోబల్ అవార్డును అందుకున్న తొలి భారతీయురాలిగా నిలిచారు. ఈ అవార్డును ప్రతిభ తక్కడ్‌పల్లితో పాటు పోర్చుగల్‌కు చెందిన వరల్డ్ రికార్డ్ హోల్డర్ మరియా కూడా అందుకున్నారు. చిన్న వయసులోనే అత్యధిక పతకాలు సాధించిన ప్రతిభ, అనేక జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నారు. కనీసం క్రీడా మైదానం కూడా లేని గ్రామం నుంచి వచ్చి, ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండానే స్వయంకృషితో వరల్డ్ రికార్డ్ హోల్డర్, వరల్డ్ ఛాంపియన్‌గా ఎదిగి ఈ అరుదైన గౌరవాన్ని అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా ప్రతిభ తల్లిదండ్రులు శ్యామల, నర్సింగరావు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రతిభ తెలిపారు. తనకు ఆశీస్సులు, ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సిగాచీ పరిశ్రమ పేలుడు మృతులకు

# సంపూర్ణ నష్టపరిహారం చెల్లించాలి

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 30 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సిగాచి దుర్ఘటన జరిగి ఏడాది గడిచిన నేటి వరకు మృతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం అందించడంలో పరిశ్రమ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని.. ఇది అత్యంత దుర్మార్గమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దుర్ఘటన స్థలం సాక్షిగా మృతి చెందిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందిస్తున్నామని ప్రకటించిన.. నేటి వరకు అమలు కాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలతో పాటు బాధితులకు సంపూర్ణ న్యాయం చేయకపోతే భారత రాష్ట్ర సమితి తరపున ప్రజా క్షేత్రంలో నిరంత పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. సిగాచి దుర్ఘటన జరిగి నేటితో ఏడాది గడిచిన సందర్భంగా.. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం బిపిఎల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో..మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత సంవత్సరం జూన్ 30వ తేదీన సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో ఘటనలో 54 మంది మృతి చెందగా..8 మంది ఆచూకీ తెలియకపోవడంతో పాటు 40 మంది తీవ్రంగా గాయపడి నేటికి నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడుని కోల్పోయిన తల్లిదండ్రులు.. భర్తను కోల్పోయిన భార్య.. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు బాధలు వర్ణనాతీతమని అన్నారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా జరిగిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అత్యంత దారుణంగా తయారైందని దుయ్యబట్టారు. ఘటన జరిగిన ఆరు నెలల అనంతరం ఒకరిని మాత్రమే అరెస్టు చేసి యాజమాన్యానికి బంటుగా ప్రభుత్వం మారిందని విమర్శించారు. ప్రమాద స్థలం సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయలు ఇస్తామని మీడియా ముఖంగా ప్రకటించి నేటికి ఏడాది గడిచిన అమలు కాకపోవడం ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితుల కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాలు,. పరిశ్రమ యాజమాన్యాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్న కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కోసం పోరాడుతున్న వారిని విమర్శించడం తప్ప బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికులు, మృతుల కుటింభికులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఋణం తీర్చుకున్న శిష్యుడు

### -సూర్యాపేట ఎస్పీ కే నరసింహ చేతుల మీదుగాఉపాధ్యాయుడికి ఘన సత్కారం

### -ముఖ్య అతిథిగా సూర్యాపేట ఎస్పీ కే నరసింహ



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 30:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం)గా విశిష్ట సేవలందించిన దోటి రాములు అండాలు ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై,దోటి రాములు అండాలుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,తనకు విద్య నేర్పిన గురువు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే గురువుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. దోటి రాములు అండాలు తమ సుదీర్ఘ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన దోటి రాములు అండాలు మాట్లాడుతూ, తనకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని దోటి రాములు అండాలుకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**జూన్ 30, 2026 – నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం: మీడియా టుడే రిపోర్టర్ విలాస్** లోకేశ్వరం మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి, రైతు వేదికలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియతో పాటు ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారు లకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోజువారీ ఓపీ వివరాలు, మందుల లభ్యత, మౌలిక వసతులపై ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన రోగులను ఉన్నత స్థాయి ఆసుపత్రులకు వెంటనే రిఫర్ చేయాలని సూచించారు. చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకు న్నారు. అనంతరం మండల రైతు వేదికలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. మండలంలోని మొత్తం రైతుల సంఖ్య, పూర్తయిన నమోదు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంకా నమోదు చేసుకోని రైతులను గుర్తించి వారితో వ్యక్తిగతంగా సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించి పంట సాగు విధానం, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతుతో చర్చించారు. భవిష్యత్‌లో అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసీల్దార్ సూర్యారావు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సన్ వే ఓపస్, ఫ్రైడ్ పార్కు కాలనీలో

# 5 కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 30 :** అమీన్ పూర్ , పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఫ్రైడ్ పార్కు కాలనీ, సన్ వే ఓపస్ కాలనీలలో ఐదు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డివైడర్, ఫుట్ పాత్, మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కులు. వీధి దీపాలు, మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. అమీన్ పూర్ ను గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మున్సిపాలిటీ నుంచి నగరపాలక సంస్థ గా అప్గ్రేడ్ చేయడంతో పాటు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్ పూర్ , బీరంగూడ పరిధిలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని.. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,



మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డిఈ వెంకటరమణ, సీనియర్ నాయకులు ఉపేందర్, జగదీష్, రాజు, చంద్రశేఖర్, తలారి రాములు, గోపాల్, సునీత, రవి గౌడ్, మహిపాల్, కాలనీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

### -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 30:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జులై 4,5,6 తేదీలలో భువనగిరిపట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస (దివ్య) ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవనం, భువనగిరిలో జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కొత్త కొత్త విధానాలతో ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. మరోపక్క పెద్ద ఎత్తున నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య మానవుని జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని మను వాద భావజాలాన్ని పెంచి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి,భారత రాజ్యాంగానికి తూట్లు పోడవడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో దొడ్డిదారిన అధికారం చేపట్టడానికి ప్రజల ఓట్లను తగ్గించడానికి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ జాబితా సవరణ అనే కుంటి సాకుతో నిజమైన ఓట్లను తొలగించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని




దీనిని వెంటనే రద్దు చేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి ఈ రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా తరగతులను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రారంభించి బోధిస్తారని వారితోపాటు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి యండి జహంగీర్,రాష్ట్ర నాయకులు బండారి రమేష్ బోధిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న బిల్లులనుతక్షణమే

# రైతులఖాతాలోజమచేయాలి

### తెలంగాణరైతుసంఘంరాష్ట్ర నాయకుడుగుడవర్తినాగేశ్వరరావు



**నేలకొండపల్లి జూన్30 మీడియా టుడే ప్రతినిధి**

ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన మొక్కజొన్న పంట నిమిత్తం పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం మన రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రీకర గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల వద్ద నుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం సంబంధిత బిల్లులను నేటికీ చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత వానాకాలం పంట పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. మరోవైపు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా డబ్బులను కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో పెట్టుబడుల నిమిత్తం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి గత్యంతరం లేక అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎరువుల పంపిణీలో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్లైన్ యాప్ ను తక్షణమే రద్దు చేసి మునుపటిలాగే రైతులకు నేరుగా అందించాలన్నారు. యాప్ పద్ధతి వల్ల సాంకేతిక లోపాలతో పాటు భూమి కలిగిన సొంత రైతులు సుదూర ప్రాంతాలలో ఉండటం వల్ల యూరియా కోసం కౌలు రైతులు, భూమి కలిగిన రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఎడవల్లి రమణారెడ్డి, ఎడ్ల తిరుపతిరావు, గుడవర్తి వెంకటేశ్వర్లు, తోట పెద్ద వెంకటరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కొప్పులు ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కు

## అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 30:**




బాధిత కుటుంబ సభ్యునికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.50,000 చెక్కును ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అవేజ్, ా్రూజూ చైర్మన్ శపథం రెడ్డి, ాావీజ చైర్మన్ మనోజ్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అడ్వకేట్ రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇమ్రోజ్, అశోక్, మొయిన్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన

## హెడ్ కానిస్టేబుళ్లకు ఆత్మీయ వీడ్కోలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 30:**



జిల్లా పోలీస్ కార్యాలయంలోని డీసీఆర్బీలో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణయ్య, కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ అలీ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య ఇద్దరు అధికారులను పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానించారు. పోలీస్ శాఖలో వారు సుధీర్ఘకాలం అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడుతూ అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో వారి సేవలు చిరస్మరణీయమని, పదవీ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, వ్యక్తిత్వానికి కాదని అదనపు ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా కుటుంబానికి లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు వచ్చినా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ మొగిలి,ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుళ్లు వెంకటరమణయ్య , మహబూబ్ అలీతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బైకు అదుపు తప్పి రోడ్డు డివైడర్ ను ఢీ

## కొనడంతో వ్యక్తి తలకు తీవ్రంగా గాయాలు.

**మహబూబ్‌నగర్. జూన్30(మీడియా టుడే):–**



మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం గొండ్యాల గ్రామము చెందిన నాగయ్య పని నిమిత్తం మహమ్మదాబాదకి వస్తుండగా మహమ్మదాబాద్ లో గల ఎల్లమ్మ టెంపుల్ దగ్గర రోడ్డు డివైడర్ను ఢీ కొన్ని తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 కి సమాచారం ఇవ్వగ హుటాహుటిన చేరుకున్న సిబ్బంది ఈఎంటి జానమ్మ పైలట్ అక్బర్లు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు 108 సిబ్బంది తెలిపారు.

# మేడారం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**పారిశుధ్యం, వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా తాడ్వాయి(సమ్మక్క సారక్క) జూన్30( మీడియా టుడే)** మేడారం జాతర అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, పారిశుధ్య నిర్వహణ మరియు వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మేడారం హరిత హోటల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం పరిసర ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, కార్యనిర్వాహక అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల నుంచి మొక్కలను అందుబాటులోకి తీసుకువచ్చి నాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్, ఎం. సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈఈ, మేడారం పూజారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో నూతనంగా నియామకమైన ప్రిన్సిపాల్ కు గ్రామస్తులు సన్మానం



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 30 :** మండలంలోని రహీంఖాన్ ఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గూడెల్లి ఆంజనేయులు ఇటీవల అదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతల స్వీకరించిన సందర్భంగా , మాజీ ప్రిన్స్ పాల్ గంగాధర్ లను గ్రామస్తులు మాజీ సర్పంచ్ బిల్లవేని పరుశురాం, బత్తిని స్వామి, చేర్ల శ్రీనివాస్, ఉత్కం పరుశురాం, పెంకాసుల రమేష్, బత్తిని మహేందర్, రిపోర్టర్లు దొంతి సుధాకర్, కత్తి బాలయ్య తదితరులు ఘనంగా సాలువతో సన్మానించారు

# ఘనంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు జన్మదిన వేడుకలు



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 30):** అచ్చంపేట మాజీ శాసనసభ్యులు బిజెపి నేత డాక్టర్ “గువ్వల బాలరాజు” పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉమామహేశ్వరం పుణ్యక్షంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.అదే విధంగా లింగాల చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరంఅచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు అచ్చంపేట బస్టాండ్ లో పండ్లు పంపిణీ చేశారు.అలాగే ఆనాధాశ్రమంలో భోజన కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మదునాగుల మహేందర్, మంగ్య నాయక్, బాలాజీ,ధర్మా నాయక్, జానకి, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,శంకర్ మాదిగ, రాకేష్,చందు నాయక్, చింత చందు, రంగినేని రవీందర్, శివ చంద్ర, పంబ రాజు, శ్రీను నాయక్, గాలిముడి రామ, అనీల్, అంతటి వెంకటేష్, బోయ రాజు, పరుశరామ్ ,రవి నాయక్, తిరుపతి యాదవ్, జిబిఆర్ సోషల్ మీడియా ఇంచార్జ్ చౌట శివ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న మెగా సర్జికల్ క్యాంపు.



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 30)** అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న మెగా సర్జికల్ క్యాంపు మూడవ రోజు విజయవంతంగా కొనసాగింది. ప్రముఖ సీనియర్ వైద్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ క్యాంపును పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు.ఈ సందర్భంగా శస్త్రచికిత్సల కోసం నమోదు చేసుకున్న రోగులకు నిపుణులైన వైద్యుల బృందం విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహిస్తోంది. రోగులకు అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు, మందులు, అనంతర చికిత్సలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ముందుకు వచ్చి ఉచిత వైద్య సేవలను పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు.

# పేదల ప్రాణదాత.. అచ్చంపేట జననేత డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 30):** అచ్చంపేట నియోజకవర్గ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ, వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఎమ్మెల్యే డా . చిక్కుడు వంశీకృష్ణ.గతంలో విజయవంతంగా మూడు విడతలుగా మెగా సర్జికల్ క్యాంపులు నిర్వహించి ఎందరో ప్రాణాలను కాపాడినడాక్టర్ వంశీకృష్ణ ఇప్పుడు అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో “నాల్గవ విడత మెగా సర్జికల్ క్యాంప్” ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.రూపాయి ఖర్చు లేకుండా, నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల కంటే మిన్నగా ఉచిత ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.పదవులు మారినా ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావం మారలేదని మళ్లీ నిరూపించారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.సర్జరీలు చేస్తూ, వందలాది మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుతూ వారి గుండెల్లో దేవుడిలా నిలుస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార పదార్థాల తయారీదారులపై కఠినంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**జూన్ 30, 2026-నిర్మల్ మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

జిల్లాలోని ఆహార పదార్థాలు దుకాణదారులంతా ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆహార భద్రతపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని రెస్టారెంట్లు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, మిఠాయి దుకాణాలు, దాబాలు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని అన్నారు. వంటల తయారీలో ఉపయోగించే నూనెలు, మసాలా దినుసులు, పాలు, పెరుగు తదితర ముడి పదార్థాలు నాణ్యమైనవే వినియోగించాలని అన్నారు. ఆహార భద్రత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, దుకాణాల లైసెన్సులు సరి చూడాలని పేర్కొన్నారు. ముడి పదార్థాల గడువు తేదీలను, లేబుళ్లను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను వినియోగించినా, ఫుడ్ కలర్లను వాడినా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం వంటి ఆహార పదార్థాలు తాజావే వాడుతున్నారో లేదో చూడాలని చెప్పారు. అపరిశుభ్రమైన, గడువు ముగిసిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించినా, దుకాణాల్లో నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు అమలవుతున్నాయో లేదో నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం, ఇటీవలి ఫుడ్ సేఫ్టీ అంశం మీద శిక్షణ పొందిన పలువురు అంగన్వాడి టీచర్లకు కలెక్టర్, అధి కారులు సర్టిఫికెట్లను అందించారు. ఈ సమావేశంలో జిల్లా ఆహార భద్రత అధికారి సునీత, వైద్యారోగ్య అధికారి రాజేందర్, డిడబ్ల్యూవో వినూత్న, డిపివో శ్రీనివాస్, డిఈఓ భోజన్న, మున్సిపల్ కమిషనర్ రవి బాబు,ఇతరఅధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు నీటి మూటలే : బీఎస్పీ

**- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం : పాయల మోహన్ రావు**


**చర్ల, జూన్ 30(మీడియా టుడే):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) చర్ల మండల అధ్యక్షుడు పాయల మోహన్ రావు ఆరోపించారు. మంగళవారం చర్ల మండలంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. దీంతో పేదలు, బడుగు బలహీన వర్గాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కనిపించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగాలు, సంపదను సమానంగా పంచే విధానాన్ని అమలు చేయగలిగేది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తమ ఓట్లతో తామే అధికారంలోకి వచ్చినప్పుడే బడుగు, బలహీన వర్గాల ఆశయాలు నెరవేరడంతో పాటు సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బహుజన్ సమాజ్ పార్టీ



నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ధ్రువ నరసింహారావు, కకా నరసయ్య, చాప భాస్కరరావు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై విషప్రచారం మానుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు - రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్**



**కోదాడ, జూన్ 30 (మీడియా టుడే)-:** నల్గొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.మంగళవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నల్గొండ సభ విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకత్వం భయాందోళనకు గురైందన్నారు. అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్రను పరిశీలించుకోవాలని సూచించారు. తన హయాంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియాలకు అండగా నిలిచి కోట్ల రూపాయల దోపిడీ జరిగిందనే ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, పోలీసు శాఖ అధికారుల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.దళిత బంధు పథకం అమలులో లబ్ధిదారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలను ప్రజలు మర్చిపోలేదని పేర్కొంటూ, ఆ ఆరోపణలు అసత్యమైతే బహిరంగంగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వైన్ షాపుల కేటాయింపుల్లో బినామీల ద్వారా సిండికేట్‌లు ఏర్పాటు చేసి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా మాజీ ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు.కోదాడ ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద కోట్ల రూపాయల విలువైన ఆస్తి కబ్జా ఆరోపణలపై కూడా బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తనపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తన హయాంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలు, ఎంపీపీ, సొసైటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షుల నియామకాల కోసం డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం కేసీఆర్, కేటీఆర్ వద్ద ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించే ధైర్యం మాజీ ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకున్నారని చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొన్న వారు, నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని, లేకపోతే అబద్ధపు ప్రచారాన్ని వెంటనే నిలిపివేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలతో రాజకీయాలు చేసే బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగానూ, చట్టపరంగానూ గట్టిగా ఎదుర్కొంటుందని వారు స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతి కార్యకర్త దగ్గరుండి విజయవంతం చేయాలి

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు**

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్30(మీడియా టుడే)** ములుగు జిల్లాలో ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – యస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పార్టీ కార్యకర్తలు, నాయకులు అత్యంత బాధ్యతగా క్షేత్రస్థాయిలో ఉండి నిర్వహించాలని ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు పిలుపునిచ్చారు.ఈ రోజు జిల్లాలోని పలు ప్రాంతాలలో బూత్ స్థాయి నాయకులతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడికీ ఓటు హక్కు కల్పించేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.కార్యకర్తలకు ముఖ్య సూచనలు గ్రామాల్లో, వార్డుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడిని గుర్తించి, కొత్త ఓటరుగా నమోదు చేయించాలి ఓటరు కార్డులలో తప్పులు, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వాటిని (బి ఎల్ ఓ )లతో కలిసి దగ్గరుండి సవరించాలి.మరియు మరణించిన వారి వివరాలను, ఊర్లో లేని వారి (డూప్లికేట్) ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించేలా క్రమబద్ధీకరించాలి.ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలు చురుగ్గా కదిలి, ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందేలా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ, బైకాని ఓదేలు, జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలి బాబా,



కాసిందేపేట సర్పంచ్ అమర్ సింగ్, అనుముల సురేష్, శ్రీనివాసరెడ్డి, కవంపల్లి బాబు, పులుసం పురుషోత్తం, సత్యనారాయణ, నవీన్, నగేష్, యలవర్తి శ్రీనివాస్ రావు తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలి: తహసీల్దార్ నిర్మల



**జగదేవ్ పూర్ : జూన్ 30 ,(మీడియా టుడే )** ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా జగదేవపూర్ తహసీల్దార్ నిర్మల తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా పూర్తి చేసి స్థానిక బీఎల్‌వోకు అందజేయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు అదనపు ధ్రువపత్రాలు అవసరం లేకుండా ఫారం సమర్పించవచ్చని, పేరు లేని వారు తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మ/నానమ్మల 2002 ఓటరు జాబితా వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అనంతరం తహసీల్దార్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, వంటగది, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసానంపల్లి రాజు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పాలనాధికారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : సర్పంచ్ దున్నాశ్రీనివాస్

**నడిగూడెం, జూన్30 (మీడియా టుడే)-:**




తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం మంగళవారం విడుదల చేస్తున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంను మండల కేంద్రంలో రైతు వేదిక నందు వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వరితోపాటు, ఆరు తడి పంటలపై అవగాహన కల్పిస్తూ, ఇతర పంటలైన ఆయిల్ పామ్ వంట సాగును ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు.రైతులకు 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేయటం హర్షించదగ్గ విషయమన్నారు.గత ప్రభుత్వం రద్దు చేసిన యాంత్రీకరణ వ్యవసాయ పనిముట్లను ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తూ రైతును రాజును చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పని పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఓ మల్సూర్,ఏఈఓ వెంకటరెడ్డి, వార్డ్ సభ్యులు దున్న లింగయ,రైతులు పాతకోట్ల నాగేశ్వరరావు,యలక సంజీవరెడ్డి,దాసరి శ్రీను, శంబయ్య ప్రసాద్ పాల్గొన్నారు..

## బాబానగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

**- ఎమ్మెల్యే సహకారంతో నిధుల మంజూరు**

**స్థానికుల సమస్యకు పరిష్కారం**



**ఉప్పల్, జూన్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**

బాబానగర్ మెయిన్ రోడ్డులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. నిధులు మంజూరైనప్పటికీ కొంతకాలంగా నిలిచిపోయిన పనులను ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.బాబానగర్ మెయిన్ రోడ్డులోని ఓబెద్ ఇంటి వద్ద భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ఆ లైన్‌లోని పలు ఇళ్ల నుంచి మురుగునీటిని ఓపెన్ నాలాలోకి వదులుతున్నారు. దీంతో కాలక్రమేణా నాలా పూర్తిగా పూడికకు గురై నిత్యం డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయి.స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడంతో సమస్యకు పరిష్కారం లభించింది. జరుగుతున్న పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా బాబానగర్ వాసులు నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్, హరి ప్రసాద్, ఓబెద్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్ ను ఏర్పాటు చేయండి


**మహబూబ్ నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



పట్టణ కేంద్రంలో నూతనంగా గర్ల్స్ బీసీ కళాశాల ఏర్పాటు చేయాలని నేడు డివైఎఫ్ఐ ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ రాము. మాట్లాడుతూ, జిల్లా కేంద్రం లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల మంది విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చాదువుకోవడానికి ముందు కొస్తున్నారు. కానీ జిల్లా కేంద్రంలో ఒకే బీసీ హాస్టల్ ఉండడం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్ అడ్మిషన్స్ లేక విద్యార్థులు చదువుకు దూరం అయితున్నారని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి నూతన హాస్టల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ, ఏ ఐ వై ఎఫ్ మహేష్ బసవరాజ్,జిశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "కత్తుల సుదర్శన్ రావు- కోట లలిత "ఉద్యోగ విరమణ వేడుకలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఆదర్శ దంపతులు, పాలేరు మాజీ ఎమ్మెల్యే, కే వి ఎం స్కూల్ వ్యవస్థాపకులు కత్తుల శాంతయ్య దుర్గమ్మ గార్ల కుటుంబం నుండి విధి నిర్వహణలో 37సంవత్సరములు గా విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలు పొంది పదవీ విరమణ చేస్తున్న "కత్తుల సుదర్శన్ రావు- కోటా లలిత"లకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు పలువురు తెలుపుతూ వారి జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్ లో కత్తుల సుదర్శన్ రావు - కోటా లలితల పదవీ విరమణ కార్యక్రమం వారి కుటుంబ సభ్యుల మరియు బంధుమిత్రుల తోటి ఉద్యోగుల నడుమ ఘనంగా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ కార్పొరేషన్ డి డి,టిజిఓ మాజీ అధ్యక్షులు కస్తాలసత్యనారాయణ ప్రస్తుత టిజిఓ జిల్లాసెక్రటరీ మోదుగు వేలాద్రి పలువురు ప్రముఖులు హాజరై శాలువాలతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఆతిథ్యాన్ని సేకరించారు.

## తిమ్మాపూర్ లో దొంగల భయం కట్టెలతో రాత్రిపూట కాపలా కాస్తున్న గ్రామస్తులు

**భైంసా జూన్ 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



ఇటీవల తిమ్మాపూర్ గ్రామంలో దొంగలు సంచరిస్తున్నారనే అనుమా నాలతో గ్రామ ప్రజలు అప్రమత్తమ య్యారు.రాత్రి వేళల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉందనే భయంతో యువకులు, గ్రామ పెద్దలు కలిసి కట్టెలు చేతబట్టి గ్రామ వీధుల్లో గస్తీ నిర్వహిస్తున్నారు.గ్రామంలోని ప్రతి వీధిలో రాత్రిపూట పహారా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులు నిర్ణయించారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ ఐక్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# అంగన్వాడీలతోనే చిన్నారుల సర్వతోముఖాభివృద్ధి

**ములుగు సిడిపిఓ శిరీష - శ్రీరాములపల్లిలో వైభవంగా స్కూల్ రెడీనెస్ మేళా**




**ములుగు జిల్లా కోడిశాలకుంట జూన్30(మీడియా టుడే)**

చిన్నారులలో అన్నిరకాల అభివృద్ధి జరగాలంటే తల్లిద ండ్రులు వారిని తప్పనిసరిగా అంగన్‌వాడీ పాఠశాలలకు పంపాలని ములుగు ప్రాజెక్టు సి.డి.పి.ఓ శిరీష పిలుపునిచ్చారు. మంగళవారం కొడిశెలకుంట సెక్టార్ పరిధిలోని శ్రీరాములపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'స్కూల్ రెడీనెస్ మేళా' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు బట్టీ విధానంలో చదువు చెప్తుంటే, అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రం ఆటపాటలు, కథల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తున్నామని సిడిపిఓ తెలిపారు. అక్షర ముక్కలతో పాటు చిన్నారులకు ఇక్కడ ఉత్తమ పౌష్టికాహారం కూడా లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.మన బడిని మనమే కాపాడుకోవాలి: సర్పంచ్ రాజేందర్గ్రామంలోని తల్లిదండ్రులంతా తమ 3 నుండి 5 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీలకే పంపాలని గ్రామ సర్పంచ్ రాజేందర్ కోరారు. మన ఊరి బడిని మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉపసర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను కన్నతల్లిలా చూసుకుంటూ మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని కొనియాడారు. చిన్నారులకు ఆటలు, పాటల ద్వారా సులభంగా అర్థమయ్యేలా బోధిస్తామని సెక్టార్ సూపర్‌వైజర్ సరస్వతి తెలిపారు. మేధోవి కాసానికిఅ ంగన్‌వాడీలే ేనాదిఅంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో శారీరక, భాషా, మేధో వికాసంతో పాటు పూర్వగణిత నైపుణ్యాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ మాస్టర్ ట్రైనర్ నాగేశ్వర్ రావు వివరించారు. ఇక్కడి బోధన వల్ల పిల్లలు చురుగ్గా, తెలివిగలవారిగా తయారవుతారన్నారు.ఈ మేళాలో చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, సిడిపిఓ, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ప్రథమ్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థుల తల్లులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విరమించాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగీర్**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 30**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం రోజురోజుకు మరింత భారంగా మారుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగీర్ విమర్శించారు.డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను పదేపదే పెంచడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయని ఆయన అన్నారు.పెరుగుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు నిత్యావసర వస్తువులను కూడా కొనలేని దుస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలనునియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా వ్యతిరేక విధానాలను విరమించి, ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా రాగిరి కిష్టయ్య గంగ దేవి సైదులు గోసిక కరుణాకర్ గడ్డం వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ అంతటి అశోక్ పొట్ట శ్రీనివాస్ పల్లె మధు కృష్ణ ఎలమంచి సంజీవ బోదాసు వెంకటేష్ కొండే శ్రీశైలం కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ బత్తుల శ్రీశైలం గోపన పోయిన లక్ష్మణ్ ఆకుల ధర్మయ్య పర్ని ధర్మారెడ్డి ఎండి ఖయ్యూం గుండబోయిన రాములు ఐలయ్య కృష్ణ రత్నం శ్రీకాంత్ కొంతము శ్రీనివాస్ రెడ్డి నేరేడు మహేష్ యాట బాలరాజు ఇట్టబోయిన శేఖర్ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి




ఉప్పాగుల శీను రమేష్ తిగుళ్ల శ్రీనివాస్ జంగం అంజయ్య రాపోలు పద్మ చెరుకు రమేష్ చింతల మధు గౌర్రె మల్లారెడ్డి మంద పల్లె సత్యం చేకూరి ఈదయ్య బుచ్చిరెడ్డి విగ్నేష్ రెడ్డి యాట సుధాకర్ కస్తూరి లింగస్వామి ఆట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు మెదక్ షీ టీం నిరంతరం కృషి

**జిల్లాలో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్**

**12 ఈ-పెట్టీ కేసులు నమోదు - జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహణ**

**వేధింపులకు గురైతే వెంటనే షీ టీంను సంప్రదించండి: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**

మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపులపై షీ టీం నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.షీ టీం జూన్ నెలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యల్లో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన 12 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే మహిళలు, బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళల భద్రత, అత్యవసర సేవలు, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళల భద్రత కోసం ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, వేధింపుల సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను అధిగమించాలి

**నిర్మాణాల వేగం పెంపునకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**



**మానకొండూరు జూన్ 30. (మీడియా టుడే )**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహనిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులు, ఇళ్ల మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారి వివరాలు, అందుకు గల కారణాలు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా వాటిని అధిగమించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఇసుక, సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించి, నిర్మాణం ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆయన కోరారు. వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్లను తదుపరి దశకు తీసుకెళ్లాలేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సూచనలు అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి లభ్యత, నిధుల విడుదల, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వీవీ వరలక్ష్మి(మానకొండూర్), పి.అనిత (శంకరపట్నం), ఎన్.ఆర్.మల్హోత్ర(తిమ్మాపూర్), ఏ.శ్రీనివాస్ రెడ్డి (గన్నేరువరం),కె.ప్రవీణ్(బెజ్జంకి)వై.శశికళ(ఇల్లంతకుంట), హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు పి.శ్రీలత, ముజాఫరుద్దీన్, అధికారులు టీఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటరమణ, ఏ.కృష్ణప్రసాద్, ఆర్ అజయ్ కుమార్, ఊర్మిళ, ఖాజా ముజహీర్ అలీ, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

**మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి**

ములుగు జిల్లా **మల్లూరు (మంగపేట), జూన్30(మీడియా టుడే)**

మహిళలు ఆర్థికంగా ఎదిగి, స్వశక్తితో నిలబడాలనేదే రాష్ట్ర మంత్రి సీతక్క గారి ముఖ్య ఉద్దేశమని ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు అన్నారు. మంగళవారం మంగపేట మండలం మల్లూరు గ్రామంలో మండల మహిళా కాంగ్రెస్ నాయకులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రేగ కల్యాణి గారు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క గారి సహకారంతో 'అమ్మ ఫౌండేషన్' ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళలందరికీ ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా సర్టిఫికెట్లు కూడా అందజేస్తారని, ఆసక్తి ఉన్న మహిళలందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మన జిల్లాలో మంత్రి సీతక్క గారి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆమె గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల నిర్వహణ, మేడారం జాతరలో ప్రత్యేక స్టాళ్ల కేటాయింపు వంటి అనేక ఉపాధి కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలంతా మంత్రి సీతక్క గారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మల్లూరు గ్రామ మహిళలతో ఆమె ముఖాముఖి మాట్లాడి, వారి స్థానిక సమస్యలను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి కావలసిన అన్ని రకాల మౌలిక సదుపాయాలను మంత్రి సీతక్క గారి సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో మల్లూరు ఆలయ కమిటీ చైర్మన్ సురేష్, జిల్లా ఆర్టీఐ (ను×) మెంబర్ జగన్మోహన్ రెడ్డి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ నాయకురాలు గికురి భాగ్యలక్ష్మి, ఏటూరునాగారం పట్టణ అధ్యక్షురాలు చిక్కుల మానస, జిల్లా నాయకురాలు పాయం అనిత, బంటు ఉదయమ్మ మరియు స్థానిక మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**



నిజంపేట్ మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శాలువలతో సన్మానించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 30:**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ,నానక్‌రామ్‌గూడ, ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఓట్ మ్యాపింగ్ ను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు.ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, మీన లాల్ సింగ్,అరుణ్ గౌడ్, సుధాకర్, కిషోర్ ,రాజేష్, నిర్మల, భారతి, సుమన్, శ్రీశైలం,అరుణ్ కుమార్, అరవింద్ సింగ్,నవీన్ యాదవ్, రాజేష్, నరేష్, అరవింద్ గౌడ్, సింగ్,రాజు,బీఎల్ఓలు,బీఎల్ఏలు,స్థానిక నేతలు, బస్తీ వాసులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలలో విజయలక్ష్మి సేవలు చిరస్మనీయం

### పదవి విరమణ కార్యక్రమంలో సహ ఉద్యోగులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 30, (మీడియా టుడే )**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వెటర్నరీ హాస్పిటల్‌లో విధులు నిర్వహించిన రేగిశెట్టి విజయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది, సహచర ఉద్యోగులు ఆమెకు ఘన వీడ్కోలు పలికి, సేవలను కొనియాడారు.వెటర్నరీ డివి, ఏహెచ్ఓ వేణుగోపాల్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ సునీత, డాక్టర్ మల్లేష్‌లు విజయలక్ష్మిని శాలువాతో సత్కరించి అభినందించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సేవా తత్పరత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.పశువైద్యశాఖలో ఎన్నో సంవత్సరాల పాటు పనిచేస్తూ రైతులు, పశుపోషకులకు అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ హాస్పిటల్ సిబ్బంది, గోపాలమిత్ర పారా వెట్స్ అబ్దుల్ పాషా, అశోక్, సురేందర్, రాజు, సహచర ఉద్యోగులు రవీందర్, సారయ్య, రమేష్, విజయ తదితరులు పాల్గొని విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.

## 35 ఏళ్ల సేవలకు ఘన సత్కారం

### హెడ్ క్యాషియర్ రెడ్డిపల్లి శ్రీనివాస్‌కు భావోద్వేగ వీడ్కోలు

**నడిగూడెం, జూన్ 30 (మీడియా టుడే)–:**



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో హెడ్ క్యాషియర్‌గా గత 35 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన రెడ్డిపల్లి శ్రీనివాస్ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కొల్లు రామారావు ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించి, ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, శ్రీనివాస్ తన సుదీర్ఘ సేవా కాలంలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో రైతులకు, సహకార సంఘ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు సంఘానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల బ్రాంచ్ మేనేజర్ వెంకట్ నారాయణ, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ--సుధీర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్, రత్నవరం సర్పంచ్ నాగేశ్వరరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాములు, సంఘ డైరెక్టర్లు, పీఏసీఎస్ సీఈఓ బి. కిరణ్ కుమార్ రెడ్డి, కొండలరావు, వీరబాబు, డి. రమేష్ ప్రసాద్, గడ్డం మల్లేష్, బెల్లంకొండ సత్యనారాయణ, చిల్లంచర్ల సత్యనారాయణ, ఇమ్మడి ప్రసాద్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రెడ్డిపల్లి శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు.

## ఖమ్మంలో టిడిపి అభిమానిని పరామర్శించిన పొగాకు జయరాం

### -చరవాణి ద్వారా పరామర్శించిన సీఎం చంద్రబాబు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఇల్లందు నియోజకవర్గ సత్యనారాయణపురం గ్రామం నివాసి బాసాని నాగేశ్వరరావు, గుర్తుతెలియని వాహనంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నడు విషయం తెలిసి వారిని టిడిపి నాయకులు తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు డా" పొగాకు జైరామ్ చందర్ హైదరాబాద్ నుండి వచ్చి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి టీడీపీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తో ఫోన్‌లో మాట్లాడించి వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు, నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వారిని పరామర్శించిన ఖమ్మం టీడీపీ నేతలు కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, ముద్రగడ వంశీ, వనమ వాసు, లీగల్ సేల్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాయల కోటేశ్వరరావు, పరిటాల నాగార్జున,యలమంచి శివ చౌదరి, అన్వేష్, చందు, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత

### ప్రజలు వాట్సాప్ లో సమస్యలను తెలిపినా పరిష్కరించాలి -ప్రజా పాలనతో పౌరులకు పారదర్శక సేవలందించాలి

### పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి - రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు.



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 30)**

ఇందిరమ్మ రాజ్యమే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి అధికారులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మంత్రికి శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రి మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది మంది దివ్యాంగులకు త్రిచక్రవాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసినా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు సేవకులుగా ఉండి పని చేస్తేనే ప్రజా పాలనకు సార్థకత ఉంటుందన్నారు. ఏ స్థాయి వ్యక్తులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వారిని గౌరవప్రదంగా ఆహ్వానించి, సావధానంగా వారు చెప్పేది విని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి ప్రజలకు కమ్యూనికేషన్ పెరిగేందుకు హెల్ప్ డెస్క్ మాదిరి రెండు ఫోన్ నెంబర్స్ కేటాయించాలని సూచించారు.అనంతరం వివిధ శాఖల వారీగా సంబంధిత అధికారులు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా పరిష్కరించి సంబంధిత ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు.క్లస్టర్ల వారీగా ఏఈవోలు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు రైతుల ఫోన్ నెంబర్లతో వాట్సఅప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగ విశేషాలను షేర్ చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగైదు టీఎంసీలకు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అమృత్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన తాగునీటి పనులను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతల నివారణకు మహిళ, రైతు సంఘాలను భాగస్వాములను చేస్తూ ప్రజలకు అవగాహన కలిగేలా సాంస్కృతిక శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే కాక అక్కడ సిబ్బంది మెరుగైన పని తీరు కనబరిచేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తమ అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో రూ.10 కోట్ల నిధుల అంచనాతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు పూర్తయ్యేందుకు అవసరమైన అదనపు నిధులను మంజూరు చేయించి త్వరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మొదట పంపు హౌస్ ల నిర్మాణం పూర్తి చేస్తే గద్వాల పట్టణానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడానికి వీలవుతుందన్నారు. జిల్లాలో పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులతో కలిసి ముందుకెళు_తున్నానన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సంస్థ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ జిల్లాలో అమ్మాయిలు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు ఉండరాదు అంటే పెద్ద ఎత్తున జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. జిల్లాలో గొర్రెల కాపరులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలన్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సమీక్ష సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు హనుమంతు, దొడ్డప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ బుక్స్ గోడౌన్లు సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం పట్టణంలోని మమతా రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్‌లో అధిక ధరలకు పుస్తకాలు విక్రయించడం, అలాగే పాఠశాల లోగోలతో నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలను తల్లిదండ్రులకు బలవంతంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో విద్యార్థి సంఘాలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాయి.ఈ విషయాన్ని జిల్లా డీఈఓ, అదనపు కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వెంటనే స్పందించారు. విద్యాశాఖ మండల విద్యాధికారి శైలజ విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో తనిఖీలు నిర్వహించి రెండు గోడౌన్లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నాయని, నోటుబుక్లను సైతం తల్లిదండ్రులకు బలవంతంగా కొనుగోలు చేయిస్తూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల లోగోలతో నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలు విక్రయించడం నిషేధం అయినప్పటికీ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ విధానాన్ని కొనసాగిస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని వారు విమర్శించారు .ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఈ తరహా అక్రమాలపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మంద సురేష్, ఐసా జిల్లా కార్యదర్శి జెమ్మి అశోక్, బీఎస్ఎఫ్ఐ జిల్లా



అధ్యక్షుడు రాజశేఖర్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు బాబు, పిడిఎస్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి రాము, గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, బీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, విద్యార్థి సంఘ నాయకులు శ్రీధర్, పవిత్ర, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలకు ఘన సత్కారం

### ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ

### కుటుంబంతో ఆనందంగా, ఆరోగ్యంగా శేష జీవితాన్ని గడపాలి

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్.

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 30)**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ కుటుంబం కంటే సమాజానికే ఎక్కువ సమయం కేటాయించి సేవలందించే వారు పోలీసులేనని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందమైన జీవితాన్ని కొనసాగించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్. సూచించారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు రిటైర్డ్ అవుతున్న సివిల్ ఎస్సై చంద్రశేఖర్, CCS PS (37 సంవత్సరాల సేవ), సివిల్ హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య గౌడ్ (గద్వాల్ టౌన్ పి.ఎస్. – 41 సంవత్సరాల సేవ) ఎ. ఆర్. హెడ్ క్వార్టర్స్ నుండి ఎ.ఆర్.ఎస్సై., రాజశేఖర్ రెడ్డి, (35 సంవత్సరాల సేవ), ఏ.ఆర్., హెడ్ కానిస్టేబుల్ యల్ల శివా చారి ( 32 సంవత్సరాల సేవ), లను జిల్లా ఎస్పీ పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఈ అధికారులు ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో అనేక సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించడం పోలీస్ సేవా తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవం, క్రమశిక్షణ, సేవా భావం రాబోయే తరం పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. పోలీసు అధికారులు తమ విధులను విజయవంతంగా నిర్వర్తించడంలో వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అభినందించారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ యోగ, వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం



గడుపుతూ ఆనందంగా జీవించాలని సూచించారు. అలాగే తమ అనుభవాన్ని కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలకు మార్గదర్శకంగా అందిస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.రిటైర్మెంట్‌తో పోలీస్ శాఖతో అనుబంధం ముగిసిపోదని, శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సతీష్ కుమార్, ఎ.ఆర్. డీఎస్పీ టి.నరేందర్ రావు, ఆర్.ఐ అడ్మిన్ నరేష్, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్, సీసీఎస్ ఎస్సై కృష్ణదేవ, సిబ్బంది, ఉద్యోగవిరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల జూన్ 30 (మీడియా టుడే) ప్రతినిధి కృష్ణ**

నర్సింహా పురం గ్రామం లో. దళిత కాలనీలో. పౌరహక్కుల దినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అదికారి. మంజుల ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దళితులను. ఎలాంటి. వివక్ష లేకుండా. చూడాలని. అలాగే. దళితులు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని. దళిత వాడల్లో. మౌళిక సదుపాయాల కోసం. వారి సమస్యల పరిష్కారానికి. ఇప్పటికే. ప్రభుత్వం ఎన్నో రకాల క్రుషి చేస్తుందని. అన్నారు . తదుపరి. సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామంలో ఉన్న. దళితులు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న శిఖం భూములకు పట్టాలు ఇప్పించి. వారికి ఉన్న. పావు ఎకరం అర ఎకరం భూమిని బ్యాంకు ల నుండి రుణాలు పొందే అవకాశం ఇవ్వాలని. వారు ఆర్థికంగా ఎదగడానికి వారికి వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని .దళిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం .. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తద్వారా. అర్హులైన ప్రతి దళితుడు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. తదుపరి వివిధ శాఖల అధికారులు. మాట్లాడుతూ. ప్రభుత్వం అందించే అన్ని రకాల వసతులు సౌకర్యాలు పొందాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ జీపీవో గోపినాథ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ షేక్ సలీం బాబా.రవి కుమార్ . నీలిమ. పంచాయతీ కార్యదర్శి.బాలరాజు .దళిత నాయకులు. రేవూరి బాబు .మాదాసు ప్రభాకర్. మీసాల రామ్మూర్తి. మంద వెంకటేశ్వర్లు .మంద ఆదం. రేవూరి వెంకయ్య జానకమ్మ వెంకటమ్మ సరోజన. రజిత తదితరులు పాల్గొన్నారు

# ఆరుద్ర పురుగు కనిపిస్తే వర్షాలకు శుభసూచిక!

## తొలకరి జల్లులతో నేలపై ఎర్రని అందాలు రైతుల్లో కొత్త ఆశలు

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 30**



ఆరుద్ర కార్తె ప్రారంభంలో కురిసే తొలి వర్షాలతో నేలపై ఎర్రటి రంగులో మెరిసే ఆరుద్ర పురుగులు దర్శనమిస్తున్నాయి. వేలి గోరు పరిమాణంలో ఉండే ఈ పురుగులను కొన్ని ప్రాంతాల్లో కుంకుమ పురుగులు అని కూడా పిలుస్తారు. వర్షాలు పడగానే మట్టిలో నుంచి బయటకు వచ్చే వీటిని చూసి రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరుద్ర పురుగు కనిపిస్తే ఆ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, చెరువులు, కుంటలు నిండుతాయని, పంటలు బాగా పండుతాయని రైతుల నమ్మకం. అందుకే ఈ పురుగును శుభసూచకంగా భావిస్తారు.ఎర్రటి వస్త్రంచుట్టుకున్నట్లుగా కనిపించే ఈ పురుగు పంటలకు ఎలాంటి హాని చేయదు. ఏడాదిలో ఆరుద్ర కార్తె సమయంలో మాత్రమే దర్శనమిచ్చే ఈ అరుదైన జీవి శాస్త్రీయ నామం ట్రోంబిడియం ప్రకృతిసమతుల్యతకు సంకేతంగా భావించే ఈ పురుగు దర్శనం రైతాంగంలో ఆశావహ వాతావరణాన్ని కల్పిస్తోంది.ఆరుద్ర పురుగు పేరుతో తెలుగులో సామెతలు కూడా ఉన్నాయి. చాలా అరుదుగా కనిపించే వ్యక్తిని "ఆరుద్ర పురుగులా వచ్చాడు" అని పోల్చడం గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వినిపిస్తుంది. ప్రకృతిలో భాగమైన ఈ అరుదైన జీవి ప్రతి ఏడాది వర్షాకాల ప్రారంభంలో రైతులకు కొత్త ఆశలను నింపుతోంది.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రత తొలగింపు దుర్మార్గం

## వెంటనే బుల్లెట్‌ప్రూఫ్ కారు, సెక్యూరిటీని పునరుద్ధరించాలి

## మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య డిమాండ్

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 30**



స్వేరో నెట్‌వర్క్ వ్యవస్థాపకులు, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం కల్పించిన భద్రత, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని కొప్పునూర్ మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య తీవ్రంగా ఖండించారు.మీడియాతో మాట్లాడిన ఆమె, బహుజన బిడ్డల విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రతను ఉపసంహరించుకోవడంపూర్తిగాఅప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని నిఘా వర్గాలు సూచించిన నేపథ్యంలో కూడా భద్రతను తొలగించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు.బహుజన గొంతుకను అణిచివేసే ప్రయత్నాలను తెలంగాణ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు. డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఏదైనా హాని జరిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ప్రజల కోసం పని చేసే నాయకులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, అలాంటి వ్యక్తులకు భద్రతను తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు పూర్తి స్థాయి భద్రతతో పాటు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని పునరుద్ధరించాలని తగరం లక్ష్మి కురుమయ్య డిమాండ్ చేశారు.

# సొంత ఊరిలో బి ఎల్ ఏ ల ను కలిసిన ఎమ్మెల్యే.

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 30):**



ఎమ్మెల్యే స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా మంగళవారం అచ్చంపేట శాసనసభ్యులు డా.చిక్కుడు వంశీకృష్ణ వారి నివాసంలో బి.ఎల్.ఎ సూపర్వైజర్లు మరియు బూత్ స్థాయి అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధికారుల బృందం ఎమ్మెల్యే గారి ఓటర్ వివరాలను పరిశీలించి, మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, ఓటర్ జాబితాను పారదర్శకంగా రూపొందించడం అత్యంత కీలకం అని. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని. అర్హులైన ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు కు ప్రత్యేక అభినందనలు

## -బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 30 :**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడపట్ల సంతోషం వ్యక్తం చేసిన నితిన్ నబిన్.మేయర్, డిప్యూటీ మేయర్ లను శాలువాతో సన్మానించిన నితిన్ నబిన్.తెలంగాణలో బీజేపీ సాధించిన ఏకైక మేయర్ పీఠం కరీంనగర్ అని నబిన్ కు చెప్పిన సునీల్ బన్సల్.ప్రజల్లో ఉంటూ పోరాడితే పదవులు, విజయం వాటంతట అవే వస్తాయని చెప్పిన నితిన్ నబిన్. ఈ సందర్భంగా సునీల్ బన్సల్, రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మకు కరీంనగర్ మేయర్ , డిప్యూటీ మేయర్ లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పరిచయం చేశారు

# తిమ్మాపురంలో సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జీపీఓ సంజీవ

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్-2026)' ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం బూత్ స్థాయి అధికారి(బిఎల్ఓ)రజిత, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి నిర్వహిస్తున్న విధానాన్ని గ్రామ పాలన అధికారి సంజీవ మంగళవారం రోజున సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నమోదు,మరియు మార్పులు, చేర్పుల ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్, ఓటర్ల జాబితా సవరణలకు వచ్చిన గ్రామ ఓటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సర్వే నిబంధనలు సామాన్యులకు శాపం

**ఓటు హక్కును దూరం చేసే కుట్రలను అడ్డుకుంటాం**

**2002 నాటి తల్లిదండ్రుల ఆధారాలు అడగడం అనాగరికం**

**అనాథలు, వలస వచ్చిన మహిళల పరిస్థితి ఏంటి?**

**ఎన్నికల సంఘం నిబంధనలు సడలించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం**

**తెలంగాణ ఉద్యమ కారులు,సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని హెచ్చరిక**




**ములుగు జిల్లా (వెంకటాపురం)జూన్ 30(మీడియా టుడే)**

కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేలో విధిస్తున్న కొర్రీలు సామాన్య, పేద ప్రజల ఓటు హక్కును లాగేసుకునేలా ఉన్నాయని ప్రముఖ సామాన్యుల పక్షపాతి, ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, సామాజిక కార్యకర్త లిజాడి ఈశ్వర్ నేతకానిలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో దొంగ ఓట్లను, బోగస్ ఓట్లను ఏరివేయడాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని, అయితే ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలే తప్ప సామాన్య ప్రజలను వేధించేలా ఉండకూడదని డిమాండ్ చేశారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓ) 2002 తర్వాత ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరిని వారి తల్లిదండ్రుల నాటి ఓటర్ ఐడీ కార్డులు, పాత నియోజకవర్గాల వివరాలు, జిరాక్స్ పత్రాలు అడుగుతుండటం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారు.' 'దాదాపు 24 సంవత్సరాల క్రితం నాటి వివరాలను భద్రపరచుకోవడం సామాన్య, గిరిజన, దళిత మరియు వెనుకబడిన వర్గాలకు ఎలా సాధ్యమవుతుంది? ఈ సుదీర్ఘ కాలంలో ఎంతోమంది తల్లిదండ్రులు చనిపోయారు. ఇండ్లు మారి వలసలు వెళ్లారు. అలాంటి వారి పాత ఓటర్ కార్డుల నంబర్లు, జిరాక్స్ పత్రాలు ఇప్పుడు ఎక్కడి నుంచి తెచ్చి ఇవ్వాలో అధికారులు సమాధానం చెప్పాలి." జాడి ఈశ్వర్ నేతకాని

**మహిళల పట్ల వివక్ష పూరిత నిబంధనలు:**

వేరే ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుండి పెళ్లిళ్లు చేసుకుని ఇక్కడికి వచ్చిన మహిళల పరిస్థితి మరీ ఘోరంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లిఅనాథల పరిస్థితి ఏంటి?:లి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి పొరుగు రాష్ట్రాల నుండి చిన్నప్పుడే తల్లిదండ్రులను, పెద్దలను కోల్పోయి అనాథలుగా ఇక్కడికి వచ్చి స్థిరపడిన కోడళ్ల పరిస్థితి ఏంటి? లిలికఠినమైన కొర్రీలు: ఇప్పుడు వారిని 2002 నాటి ఆధారాలు, అలాగే ఇతర రాష్ట్రాల్లోని వారి తల్లిదండ్రుల నియోజకవర్గం పేరు, నంబర్, ఓటర్ ఐడీ కార్డులు తేవాలని ఒత్తిడి చేయడం ఏ రకమైన న్యాయం? లితొలగింపుల హెచ్చరికలు:లి పత్రాలు లేకుంటే ఓట్లు తొలగిస్తామని క్షేత్రస్థాయిలో బెదిరింపులకు గురిచేయడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమే ఇలాంటి కఠిన నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది మంది అర్హులైన మహిళలు, కూలీలు, పేదలు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా నిరుపేదల ఓట్లను తొలగించే పెద్ద కుట్రలా కనిపిస్తోందని ఆరోపించారు.

**మా డిమాండ్లు:**

**1. తుగ్లక్ నిబంధనను రద్దు చేయాలి:**

2002 నాటి తల్లిదండ్రుల ఆధారాలు సమర్పించాలనే అనాగరిక నిబంధనను తక్షణమే రద్దు చేయాలి. 2. లిప్రస్తుత ఆధారాలకే ప్రాధాన్యత:లి ప్రస్తుతం సదరు వ్యక్తి స్థానికంగా నివసిస్తున్నట్లు నిరూపించే ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా వివాహ ధృవీకరణ పత్రం (మీఖితీతీఋస్త్రవ జవతీఅటఅఫ్వ) ఉంటే వారి ఓటును యథాతథంగా కొనసాగించాలి. 3. లిప్రత్యేక మినహాయింపులు:లి అనాథలు, ఇతర రాష్ట్రాల నుండి అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, మరియు సీజనల్ వలస కార్మికుల కోసం ప్రత్యేక మినహాయింపులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. 4. లిఅధికారుల వేధింపులు ఆపాలి:లి క్షేత్రస్థాయిలో పరిశీలన పేరిట సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారుల వైఖరి మారాలి.పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు:ప్రభుత్వం, ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి ఈ నిబంధనలను సడలించకపోతే,బాధితులందరినీ ఏకం చేసి నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.

# భూలోక వైకుంఠం స్వర్ణగిరిలో వైభవంగా జ్యేష్ఠాభిషేక మహోత్సవం



**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మానేపల్లి హిల్స్‌పై భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం(30 జూన్ 2026) జ్యేష్ఠమాసం, జ్యేష్ఠా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు 108 పవిత్ర కలశాలతో జ్యేష్ఠాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆగమోక్త విధానంలో వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులకు పసుపు, కుంకుమ, తేనె, పాలు, పెరుగు తదితర పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ సుగంధ ద్రవ్యాలు, పవిత్ర తీర్థాలతో తిరుమంజనం చేసి, వివిధ రకాల సుగంధ పుష్పాలతో దివ్యంగా అలంకరించారు. తదనంతరం ప్రత్యేక అర్చనలు, నైవేద్యం, మంగళహారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకొని దివ్య అనుగ్రహాన్ని పొందారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలు, వేదఘోషలు, భక్తుల గోవింద నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ పవిత్ర సేవలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీవెంకటేశ్వరస్వామి వారి అనుగ్రహం కలిగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభాలు చేకూరాలని దేవస్థానం అధికారులు ఆకాంక్షించారు.

# రీల్లా ఐలయ్యకు విద్యార్థుల సమస్యలు కనబడుట లేదా

## వెంటనే పక్కా భవనం నిర్మించాలని బీజేవైఎం నాయకులు దయ్యాల కుమారస్వామి డిమాండ్

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు పక్కా భవనం లేక అద్దె భవనంలో ఉంటూ, సరైన వసతులు లేక, చాలా అవస్థలు పడుతున్నారని బీజేవైఎం నాయకులు దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బాధలను సోషల్ మీడియాలో వచ్చిన కథనాలలో నిజానిజాలపై కూడా ప్రిన్సిపాల్ ను అడిగి తేలుసుకున్నారు. ఈసందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ బాలురకు పక్క వసతి గృహం లేక, అద్దె భవనంలో ఆరాకోరా వసతులతో విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. విద్యార్థులు బాత్రూం లేక ఇబ్బందికి గురవుతున్నారని, సరైన సౌకర్యాలు లేవు. కానీ ఇక్కడ స్థానిక శాసనసభ్యులు మాట మాటకు మేము బడుగు బలహీన వర్గాల నాయకులమని గొప్పలు చెప్పుకునే ఈ నాయకునికి ఆలేరులో బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు కనబడటం లేదా అని ఆయన ప్రశ్నించారు. మాట మాటకు నీళ్ల ఐలయ్యను అని చెప్పుకునే ఈ నాయకుడు రీళ్ళ ఐలయ్యగా మారిపోయారని అన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులకు వాష్ రూమ్ పోవాల్సి వస్తే క్రిందికి పోవాల్సి వస్తుందని, అదేవిధంగా పైనుండి నీటి వసతి సక్రమంగా లేదనీ అద్దె భవనంలో ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారనీ, బీసీ విద్యార్థులను చులకన చూడడం సబబు కాదని, పక్కా భవనం నిర్మించలేరా అని ఆయన అన్నారు. బాలికల వసతి గృహంలో చిన్నపాటి వర్షానికే సముద్రంలా తలపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి




కమిటీకారి కృష్ణ, సీనియర్ నాయకులు చిరిగి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బొట్ల సంపత్, ప్రధాన కార్యదర్శులు వెలగల వెంకటేష్, నరేందర్, మహేందర్, యువమోర్చా నాయకులు కంతుల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, సుదగాని ఉదయ్ కిరణ్, బండి మహేష్, రావుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛను హరిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

## వీడియోలు, ఫోటోలు తీయవద్దంటూ హుకుం జారి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**

మెదక్ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ రాధిక అధ్యక్షతన మంగళవారం నాడు నిర్వహించారు. ముందుగా నూతన మున్సిపల్ కమిషనర్ నవీన్ కౌన్సిలర్స్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ సమావేశం ప్రారంభం అవ్వగానే మీడియా ప్రతినిధులు ఫోటోలు తీసుకోవడానికి మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక వీడియోలు, ఫోటోలు తీయవద్దంటూ చైర్ పర్సన్ కానుగు రాధిక అన్నారు. దీంతో పలువురు విలేకరులుసమావేశాన్నిబహిష్కరించారు.రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిదిగా ఉన్న మీడియాపై ఎందుకింత చిన్నచూపు చూస్తున్నారు. మున్సిపల్ లో ఏం జరుగుతుందో పట్టణ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా..?వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజలకు ఏ సమాధానం ఇస్తున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.. 9 వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ సమావేశంలో మీడియా ప్రతినిధులు ఫోటోలు, వీడియోలు తీయవద్దని చెప్పడం వారి హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో చైర్‌పర్సన్ రాధిక తన పేరును పొరపాటుగా షమీ అని సంబోధించగా, నా పేరు జుబేర్ మేడం అని ఆయన సరిదిద్దారు. కౌన్సిలర్ పేరు గుర్తు లేకపోవడంపై సమావేశంలో చర్చ జరిగింది.29 వ వార్డు కౌన్సిలర్ బట్టి ఉదయ్ మాట్లాడుతూ మీడియాపై ఆంక్షలు విధించడం సమంజసం కాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే సమావేశాల్లో వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి ఇవ్వాలని కోరారు. తమ వార్డులో నీటి సమస్య పరిష్కారానికి అమృత్ పథకం నిధులను వినియోగించాలని సూచించారు. వార్డు సమస్యలపై మాట్లాడానికి కమిషనర్ కు ఫోన్ చేస్తే కనీసం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో చైర్మన్ కు, అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపాలిటీకి సొంత జేసీబీ ఉన్నప్పటికీ ప్రైవేట్ జేసీబీ కి 2 లక్షలు ఖర్చు చేశారని ఆరోపించారు. అలాగే మున్సిపాలిటీలో ఉన్న వాహనాలకు గత నెల పంచర్ మరమ్మతులకు 40 వేల, ఈ నెల 20 వేలు ఖర్చు చేయడాన్ని చూస్తే కౌన్సిలర్ పదవి కంటే పంచర్ షాప్ పెట్టుకున్నది బాగుంటుందని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.కౌన్సిలర్ గౌస్ ఖురేషి మాట్లాడుతూ గత సమావేశంలో తమ వార్డును పరిశీలిస్తామని చెప్పిన చైర్‌పర్సన్, కమిషనర్ ఇప్పటి వరకు రాలేదన్నారు. వర్షాకాలంలో తమ వార్డులోని చమన్ ప్రాంతంలో చిన్న వర్షానికే మోకాలి లోతు వరకు నీరు నిలుస్తోందని, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని అన్నారు.కౌన్సిలర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ మనిషి చనిపోయాడు అని మున్సిపల్ వాటర్ ట్యాంక్ పంపించమని అడుగుతే, చనిపోయిన వ్యక్తి వీడియో తీసి పంపిస్తేనే వాటర్ ట్యాంక్ పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని రాందాస్ చౌరస్తా లో ఉన్న శివాజీ విగ్రహం చుట్టూ అభివృద్ధి పనులు చేయాలని తెలిపారు. పాత పనుల పైన దృష్టి పెట్టడం కాకుండా మెదక్ పట్టణంలో కొత్తగా ఏమైనా చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గంగమని మాట్లాడుతూమల్లెం చెరువు కట్టపై స్మశాన వాటిక దగ్గర శాశ్వత నీటి పరిష్కారం చేయాలన్నారు. చెరువు కట్ట పైన వీధి దీపాలు లేక చీకటిలోనే దహన సంస్కారాలు చేస్తున్నారని చీకటిలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్ట్‌కి అండగా ఉంటాం

**జర్నలిస్ట్ అనిల్ ని పరామర్శించి జర్నలిస్టుల సహకారంతో రూ.5వేల ఆర్థిక సహాయం**

**అందచేసిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్**

**మీడియా టుడే,జూన్ 30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు . విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ వారిని పరామర్శించి జర్నలిస్టుల సహకారంతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అండగా ఉంటుంది అని అన్నారు .రోడ్డు ప్రమాదంలో గురైన జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బక్కన్న నర్సింహా, జిల్లా సభ్యులు సంకూరి మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన కుమారి హర్షితకు ఘనంగా అభినందనలు

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం మంగళవారం రోజున నేస్తం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో రాజాపేట జడ్.పి.హెచ్.ఎస్. హైస్కూల్లో, పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన కుమారి హర్షితను ఘనంగా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా నేస్తం ఫ్రెండ్స్ తరఫున ఆమెకు రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులకి, ఉపాధ్యాయులందరికీ, హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేస్తం సభ్యులు అంకతి భాస్కర్ వెంగల్ దాస్ హరిబాబు మరియు వీరేశంకి ధన్యవాదాలు తెలిపిన హర్షిత. నేస్తం ఫ్రెండ్స్ మాట్లాడుతూ హర్షిత మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామనీ అన్నారు..

# మరణం లేని నీ జ్ఞాపకాలకు సేవా రూపంలో ఫ్రెండ్స్ సొసైటీ నివాళి

**ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అమరజీవి బోనగిరి**

**గణేష్ జన్మదిన స్మరణార్థం సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ**

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో మంగళవారం రోజున అమరజీవి బోనగిరి గణేష్ జన్మదిన స్మరణార్థం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు 'ఫ్రెండ్స్ సొసైటీ' ఆధ్వర్యంలో పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 'ఫ్రెండ్స్ సొసైటీ' ప్రతినిధులు మాట్లాడుతూ "మా గుండెల్లో అమరజీవి బోనగిరి గణేష్ స్థానం ఎప్పటికీ సజీవం. ఆయన ఎల్లప్పుడూ ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో ఉండేవారు. ఆయన భౌతికంగా మాకు దూరమైనా, ఆయన చూపిన స్నేహ భావాన్ని, ఆశయాలను మేము ముందుకు తీసుకెళ్తాం. ఈ కార్యక్రమంలో గణేష్ తల్లిదండ్రులు భువనగిరి నరసయ్య,జ్యోతి,కుమారుడు రుద్రాక్ష,ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు గంగసాని నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి బాబా, కమిటీ సభ్యులు మంగళపల్లి శివకుమార్,మాదాని నవీన్,చెన్న రాజేశ్,గడ్డమీద సాయినాథ్,ఎర్ర రాజేష్,కామిని శివకుమార్, కంకల లింగస్వామి,పరుష నరేష్,రావుల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మంగళవారం రోజు 8 వార్డు పరిధిలోని భరత్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య గురించి స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్ మరియు కాలనీవాసులు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టికి తీసుకురాగా భరత్ నగర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థలో సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు,2వ వార్డు కౌన్సిలర్ మరియమ్మ,స్థానిక కాంగ్రెస్ నాయకులు,తాళ్లపల్లి మహేష్,ఎండీ మునీర్,కంతి శంకర్,భరత్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించే దిశగా కృషిచేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల కమిటీ పక్షాన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని మంగళవారం రోజు వారి కార్యాలయంలో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కమిటీ పక్షాన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దు ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి

**మీడియా టుడే,జూన్ 30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**






యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ లింగరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి అన్నారు.గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులంతా ప్రైవేట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామానికి ప్రైవేట్ పాఠశాలల బస్సులు రావద్దని హెచ్చరించారు. ప్రైవేట్‌కు తరలివెళ్తున్న విద్యార్థులను బస్సుల్లోంచి దింపేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే మంచి విద్య అందిస్తూ మధ్యాహ్నం భోజనం పెడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా విద్య అందిస్తున్నారు.విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని కోరారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

**రైతులు ఆందోళన చెందవద్దు - ఫెర్టిలైజర్ యాప్ తో 50 వేలకు పైగా యూరియా కొనుగోలు**

**యాప్ నుంచి రైతులు బుక్ చేసుకోవాలి - యాప్ ను అప్డేట్ చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, జూన్ 30**

జిల్లాలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఫెర్టిలైజర్ యాప్, ఎరువుల సరఫరా తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సీజన్లో 19,513 రైతులు 60,254 సంచుల యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నారని, తమ సమీపంలోని షాప్ ల ద్వారా 50,283 సంచులు తీసుకువెళ్లారని వెల్లడించారు. ఇంకా 9,830 సంచులు తీసుకువెళ్లాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఇంకా 12,292 సంచులు నిలువలు ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలోని 20 రైతు వేదికలు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువుల నిలువలు ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులకు సహాయం చేసేందుకు అన్ని చోట్ల సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్ అప్డేట్ చేసుకోవాలని, యూరియా నిలువలు దానిలో చూపించకపోతే ఆందోళనకు గురికాకుండా దానిని రిఫ్రెష్ చేయాలని సూచించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సీజన్ కు సరిపడా ఎరువుల నిల్వలను జిల్లాలోనే సిద్ధంగా ఉంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా పోలీసులు వ్యవసాయ అధికారులు చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో మహా నిరసన

**250 గజాల స్థలాల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు ఎన్నికల హామీలు నెరవేర్చాలని విజ్ఞప్తి**

**భారీ సంఖ్యలో హాజరై నిరసనను విజయవంతం చేయాలని పిలుపు**

**తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందాడి మణిపాల్ రెడ్డి**

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారుల హక్కుల సాధన కోసం జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న మహా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ నాయకుడు కందడి మణిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 250 గజాల స్థలాలను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం, రైతులు, మహిళలు, ఉద్యమకారుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకులు గోపాల్, విజయ్, వెంకటేష్, మహేష్, సురేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాలకు తీసుకుని వెళ్ళే పుస్తకాల సంచి ఎంత బరువు ఉండాలి

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు ఎంత బరువు కలిగిన పుస్తకాలు గల సంచిని(బ్యాగ్ ను)తీసుకుని వెళ్ళాలి? నిబంధనల ప్రకారం జాతీయ విద్యా విధానం గైడ్ లైన్స్ ప్రకారం విద్యార్థి పాఠశాలకు పుస్తకాల సంచి బరువు విద్యార్థి బరువులో గరిష్టంగా10శాతం ఉండాలని సూచించారు. ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి 0.85గ్రాముల నుంచి 2కిలోల 200 గ్రాములుగాను, రెండవ తరగతి నుంచి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 1కిలో 700గ్రాముల నుంచి 2కిలోల 500గ్రాములుగాను, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 2కిలోల నుంచి 3కిలోల వరకు గాను, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 3కిలోల 500గ్రాముల నుంచి 5కిలోల వరకు బరువు ఉండాలని నిబంధనలు సూచించారు. కానీ అధిక బరువు ఉన్న పుస్తకాల సంచులను విద్యార్థులు మోస్తేనుగాను విద్యార్థులకు ఒళ్ళు, నడుం నొప్పి, వెన్నముక సమస్యలు, శరీరం ఎదుగుదల దెబ్బతింటుందని అందకు సంబంధి ంచిన సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కావునా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చే విద్యార్థులు మోసుకుని వచ్చే పుస్తకాల సంచులపైన దృష్టి పెట్టాల్సి ఉంటుంది.



**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన**


# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిం చిన పలు ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గంధమల్ల,బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులకు త్వరలోనే నిధుల విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు ఆలేరు నియోజ కవర్గంలో ముఖ్యమైన అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రత్యేక మైన నిధులు ఇచ్చి ఆలేరు నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపినట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, సాగునీటి వసతుల మెరుగుదలతో పాటు ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగగా,ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల రైతు వేదికలో మంగళవారం రోజు (తేదీ:30.06.2026) సాయంత్రం 4.00 గంటలకు దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమాన్నిరైతులు, ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందజేయబడుతున్న ఆర్థిక సహాయం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండా మంజుల నర్సింహా గౌడ్, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్,స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బి. రాజశేఖర్, ఏ. వేణు, సౌమ్య, ఉపసర్పంచ్ సారయ్య, వార్డ్ సభ్యులు మరియు రైతులు రామలక్ష్మయ్య, మణికాంత్, కృష్ణ,అవిలయ్య,తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న రైతులు రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.

# చాడ శ్రీధర్ రెడ్డి వర్ధంతి

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం చాడ గ్రామ ముద్దుబిడ్డ చాడ శ్రీధర్ అమర్ రహే ఇంటర్మీడియట్ దశనుండే శ్రీధర్ రెడ్డి ఏబీవీపీ లో పని చేసేవాడు.శ్రీధర్ రెడ్డి చదువు పూర్తికాగానే ఉదయం దినపత్రికలో గ్రామీణ విలేకరిగా చేరాడు.మోత్కూర్ ప్రాంతంలో క్రాస్ సంస్థ చేస్తున్న ఆగడాలను మొత్తం సవివరంగా పత్రికలలో ప్రచురించి వారి బండారం బయట పెట్టి ,మతమార్పిడులు అరికట్టడంలో క్రియాశీలకగా పని చేయడం జరిగింది.దీనితో పీపుల్స్ వార్ నక్సలైట్లు దారికాచి మోత్కూర్ వద్ద అతి కిరాతకంగా శ్రీధర్ రెడ్డిని హత్య చెయ్యడం జరిగింది.భరతమాతను నుదుటి సింధూరంగా ఎందరో జాతీయవాదం మనస్ఫూర్తిగా జాతీయ వాద సిద్ధాంతం కోసం దేశద్రోహులను ఎదిరించిన ధీరుడు. నేడు అమరుడు చాడ శ్రీధర్ రెడ్డి వర్ధంతి.

# సాంకేతికతతో న్యాయవాద వృత్తిలో మార్పులపై అవగాహన కల్పించేందుకు సెమినార్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూన్ 30 :**



కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంకేతికతతో న్యాయవాద వృత్తిలో మార్పుల గురించి జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు మంగళవారం సెమినార్ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యాస గ్రూప్ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో అభ్యాస గ్రూప్ చైర్మన్ దుబ్బుడు సురేష్ రెడ్డి న్యాయ పరిశోధన కోసం ఏఐ సాధనాలు, వేగవంతమైన లీగల్ డ్రాఫ్టింగ్ పద్ధతులు,న్యాయ సాంకేతిక యొక్క ఆచరణాత్మక వినియోగంపై న్యాయవాదులకు వీడియో రూపకంగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరు సమానమే డిప్యూటీ తహసిల్దార్ ఇంజమూరి పవన్

**మీడియా టుడే న్యూస్,చెన్నరావు పేట,జూన్ 30**



గ్రామాల్లోని దళితులను చిన్న చూపు చూడవద్దని డిప్యూటీ తహసిల్దార్ ఇంజమూరి పవన్ అన్నారు. మంగళవారం మండలంలోని జల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణ లో గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడ వద్దన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. చిన్న చూపు చూసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సరోజ , మండల పశు వైద్యాధికారి వెంకటరాజు,ఏపీఓ అరుణ,అదనపు గిర్ధావర్ మమత, ఎస్సి హాస్టల్ వెల్ఫేర్ అధికారి మల్లమ్మ, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్,పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్,ఎస్సి,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్,గడ్డం సుభద్ర,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొనాయమాకుల రైతువేదిక లో రైతు భరోసా ప్రత్యక్ష ప్రసారం

**మీడియా టుడే న్యూస్, గీసుగొండ,జూన్ 30**



మండలం లోని కోనాయమాకుల రైతు వేదిక లో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ శిల్పకళా వేదిక నుండి ఈ వానాకాలం పెట్టుబడి సాయం క్రింద ఎకరాకు 6,000 రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేయగా, ఆ కార్యక్రమాన్ని కోనాయమాకుల రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక అధికారి డా మజ్జి బాలకృష్ణ, ఏఓ హరి ప్రసాద్, కొమ్మాల పశు వైద్య అధికారి డా గైని శ్రీనివాస్, హెచ్ఓ బి మానస, ఎఫ్ఎస్సిఎస్ ఊకల్ చైర్మన్ బి. రమేష్,కోనాయమాకుల సర్పంచ్ వజ్ర రాజు,ఏఈఓలు కావ్య,స్మిత,రాజేష్,ప్రవల్లిక,అఖిల ఫర్టిలైజర్ డీలర్లు, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురైన రైతు కుటుంబానికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు రూ. 20,000 ఆర్థిక సహాయం

**బాధిత రైతు మంకిడి సమ్మయ్యను స్వయంగా పరామర్శించిన**

**ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

**రైతు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా....**



**ములుగు జిల్లా తాడ్వాయి జూన్ 30(మీడియా టుడే)**

తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై 22 ఆవులను కోల్పోయిన పేద రైతు మంకిడి సమ్మయ్య కుటుంబాన్ని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈరోజు స్వయంగా సందర్శించారు. బాధిత రైతు ఇంటికి వెళ్లిన ఆయన, మొన్న ఫోన్లో ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు రూ. 20,000 (ఇరవై వేల రూపాయలు)నగదును ఆర్థిక సహాయంగా బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ,ఆవులను నమ్ముకుని జీవిస్తున్న ఒక పేద రైతు కుటుంబానికి ఇంత పెద్ద నష్టం జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పరంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.జీవనాధారమైన పశువులను కోల్పోయి రోడ్డున పడిన పేద రైతును ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందించి పూర్తి స్థాయిలో ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాబు గారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, కాటాపురం సర్పంచ్ దిద్ది మోహన్రావు,దండు గల మల్లయ్య ముంద్రాతి రాజమౌళి ఎండి వాలి బాబా ఆలేటి ఇంద్రారెడ్డి ను శెట్టి రమేష్ ఎండి రఫీ మేడిశెట్టి నరసింహయ్య గున్ను దంతనపల్లి నరేందర్ తడక హరీష్, తడక సాయి లంజపల్లి వెంకటేష్ పుల్లూరు గౌరమ్మ అందగట్ల సాంబయ్య మంకిడి రఘు సమ్మయ్య రవి,బీరెల్లి సర్పంచ్ విజయ, చంద్రం, మాజీ జెడ్పిటిసి పులసం సరోజన, పురుషోత్తం, మాజీ ఎంపీపీ కొండూరి నరేష్, మాజీ ఎంపిటిసి దానక నర్సింహరావు, దిలావర్ ఖాన్, ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, యలవర్తి శ్రీనివాసరావు, వహీద్, రోషయ్య, బెజ్జురి శ్రీకాంత్, రామకృష్ణ, గొప్ప స్వామి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దత్తప్పగూడెంలో పౌర హక్కుల దినోత్సవం




**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో తహసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్.వారు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని కుల వివక్ష చూపినట్లు అయితే సహించేది లేదంటూ ప్రభుత్వ పరంగా హక్కుల వచ్చే ప్రతి సంక్షేమ పథకాలపై ఎస్సి ఎస్టీలు అవగాహనా పెంచుకొని వినియోగించుకోవాలని ఇటీవలే ఫస్ట్ క్లాస్ కి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో అప్లికేషన్ చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేశాక సుమారుగా మోత్కూర్ సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ పరిధిలోని నాలుగు మండలాల నుండి ఎంపిక అయిన విద్యార్థులకు అన్యాయం చేయొద్దు ప్రభుత్వం నుండి గత సుమారుగా రెండు సంవత్సరాల నుండి విద్యార్థులకు సంబంధించిన నిధులు బకాయిలు ఉండడంతో స్కూల్ ప్రిన్సిపాల్ అధిక భారం అవుతుంది అని ఈ సంవత్సరం ఫస్ట్ క్లాస్ 5వ క్లాస్ విద్యార్థులను చేర్చుకునే ఉద్దేశం లేదంటున్నారు. కావున దళిత విద్యార్థుల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించి, 5వ క్లాస్ విద్యార్థులల్లో కూడా అర్హులను ఎంపిక చేసి విద్యార్థులకు న్యాయం చెయ్యాలని అన్నారు, మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ సమానమే సమానత్వాన్ని పాటించకుండా కుల వివక్షత చూపినట్లు అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని మీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదయ్య,డబ్ల్యూ హెచ్ ఓ రాజాలు బాయి, ఆర్ఐ ఇంద్రకుమార్, నర్సింహా,జీపీఓ ఎల్లయ్య, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు మచ్చగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అత్యాధునిక ఎం.ఆర్.ఐ సేవలు ప్రారంభం

## హైదరాబాద్ నుండి ?వర్చువల్ విధానంలో ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే జూన్ 30:**

పేద ప్రజలకు చెంతనే ఖరీదైన వైద్య పరీక్షలు.? కలెక్టర్,ఎమ్మెల్యే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యాన్ని అభినందించిన సీఎం.ప్రజలకు అత్యాధునిక మరియు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎం.ఆర్.ఐ యంత్రాన్ని మంగళవారం సీఎం కార్యాలయం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు.?ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం రెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనే ఎం.ఆర్.ఐ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.గతంలో ఇలాంటి ఖరీదైన వైద్య పరీక్షల కోసం పేదలు వరంగల్, హైదరాబాద్ వంటి సుదూర నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, దీనివల్ల వారికి సమయం, డబ్బు వృధా అయ్యేవని తెలిపారు. ఇప్పుడు స్థానికంగానే ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల సకాలంలో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరిగి, మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ?ప్రజా వైద్య సేవల బలోపేతానికి సీఎస్ఆర్ నిధులతో ఎంఆర్ఐ యంత్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును, అలాగే ఇందుకు సహకరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యానాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.??ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ నిధుల భాగస్వామ్యంతో ఈ అత్యాధునిక యంత్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచేందుకు, మౌలిక వసతుల



కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.?ఈ ప్రతిష్టాత్మక ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వర్లు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా వెంకటరత్నం,కౌన్సిలర్లు, హెచ్ డి ఎఫ్ సి జోనల్ హెడ్ జోష్ స్టెఫెన్, క్లస్టర్ హెడ్ రాజేష్ వైద్యులు, సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా పెరుగుతున్న భూ పంచాయతీలు

## అసలు హక్కుదారులకు న్యాయం ఎక్కడ?



**జగదేవ్ పూర్ :జూన్ 30,(మీడియా టుడే)**

భూ పత్రాలు ఉన్నా న్యాయం కరువా? జగదేవపూర్: మండలంలోని పలు గ్రామాల్లో భూ వివాదాలకు సంబంధించి అనధికారిక భూ పంచాయతీలు రోజురోజుకూ పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెల్లుబాటు అయ్యే భూ పత్రాలు ఉన్నప్పటికీ కొందరికి న్యాయం జరగడం లేదని, కొన్ని సందర్భాల్లో పత్రాలు లేని వారి పక్షాన కూడా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవాలు, భూ పత్రాల కంటే విందులు, మర్యాదలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీంతో అసలు హక్కుదారులు నష్టపోతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు.

### ఒకప్పుడు ధర్మానికి నిలయం.. నేడు విమర్శల కేంద్రం?

ఒకప్పుడు గ్రామాల్లో పెద్దల సమక్షంలో జరిగే పంచాయతీలు నిష్పక్షపాతంగా ఉండేవని, పెద్దలు చెప్పిన మాటకు గ్రామమంతా కట్టుబడి ఉండేదని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇరువర్గాల వాదనలు విని ధర్మబద్ధంగా తీర్పులు ఇచ్చే సంప్రదాయం ఉండేదని చెబుతున్నారు. అయితే ఇప్పుడు కొన్ని చోట్ల ఆ పరిస్థితి మారిపోయిందని, వ్యక్తిగత ప్రభావాలు, విందులు, మర్యాదలకే ప్రాధాన్యత పెరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### న్యాయం కోసం అధికారుల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

దీంతో అసలు భూ హక్కుదారులు రెవెన్యూ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ వివాదాలు చట్టబద్ధంగా పరిష్కారం కావాల్సి ఉండగా అనధికారిక పంచాయతీలపై ఆధారపడటం వల్ల వివాదాలు మరింత పెరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అధికారుల జోక్యం కోరుతున్న గ్రామస్థులు

ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించాలని, భూ పత్రాల ఆధారంగా చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న భూ పంచాయతీల నేపథ్యంలో గ్రామీణ న్యాయ వ్యవస్థ విలువలు ఎటు సాగుతున్నాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ (CBSE) పాఠశాలలో "అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్" పోస్టర్ డ్రాయింగ్ పోటీ ప్రారంభం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూన్ 30 :**

పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137–ఎ, కరీంనగర్ మరియు వాసుదేవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్" పోస్టర్ డ్రాయింగ్ పోటీని కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ (CBSE) పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ ఏడాది అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వ్యాప్తంగా "ప్రకృతి ప్రేరణ -- మన భవిష్యత్తు కోసం వాతావరణం" (Inspired by Nature for Climate for Our Future) అనే అంశాన్ని ప్రకటించి, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విద్యార్థుల్లో సృజనాత్మకత ద్వారా విస్తరించేందుకు ఈ పోటీని నిర్వహిస్తోంది. ఈ పోటీలో రెండు వయో విభాగాల్లో విద్యార్థులు పాల్గొనవచ్చు.లి మొదటి విభాగం: 4--8 సంవత్సరాలు. లి రెండో విభాగం: 9--13 సంవత్సరాలు . ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులందరూ ఈ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు.పోటీకి సంబంధించిన పోస్టర్లను జూలై 13వ తేదీలోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ చిత్రాలను అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నారు.విజేతలకు నగదు బహుమతులు:?? మొదటి బహుమతి -- ?25,000 రెండో బహుమతి -- ?15,000?? మూడో బహుమతి -- ?5,000ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎంపికైన ఉత్తమ చిత్రాలు Alliance International Magaziఅవలో ప్రచురించబడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి మనకు ప్రసాదించిన గాలి, నీరు, అడవులు, భూమి వంటి సహజ సంపదలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ చిత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని సమాజానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య (Way Homeocare),



జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సాగర్ రెడ్డి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గుగ్గిలాపు రమేష్, గుజ్జా శ్రీనివాస్, శ్రీ సరస్వతి శిశు మందిర్ (జదీూజు) పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రణధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డబల్ బెడ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించండి - జనార్ధన్ రావు



**కోదాడ, జూన్ 30 (మీడియా టుడే)–:** కోదాడ పట్టణంలో బాలాజీ నగర్ లో ఉన్న డబల్ బెడ్ ఇండ్లకులకు మౌలిక వసతులు కల్పించాలని సూర్యాపేట జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు జిల్లా జనార్ధన్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ బాలాజీ నగర్ లో ఉన్న డబల్ బెడ్ కి మౌలిక వసతులు సాధ్యమైనంత త్వరగా అందించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే దానికి సానుకూలంగా స్పందించారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంల వాంకుడోత్ రమేష్ నాయక్ , రమేష్ నాయక్ ,యాద నవీన్,సంధ్యా రాణి ,శాంతా, సైదా, అన్నపూర్ణ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతు మూగపోయింది పాట బ్రతకాలి

**ఖమ్మం జూన్ 30(మీడియా టుడే)**



ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ ప్రజా కళాకారుడు అమరుడు సాయిచంద్ వర్ధంతి సభ అమరవీరుల స్థూపం వద్ద జరిగింది. ఈ వర్ధంతి సభ కు ప్రజా కళాకారుడు పాగి వెంకన్న అధ్యకత వహించారు. ముఖ్య అతిథిగా అడ్వకేట్ ఝుషె జిల్లా కన్వీనర్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను సాయిగొంతుతో చైతన్యం చేశాడని. ఉద్యమానికి లక్షలాది మంది ప్రజలను పోరాట స్ఫూర్తిని నింపాడని చెప్పారు. మన ఇండియాలో కోస్తే బీసీ ఎస్సీ ఎస్టీ అనబడే బహుజన కులాల్లో ఉన్న ఆవేదన నుంచి తన కుటుంబాలు ఎవరైతే ఈ సమాజం కోసం నువ్వు నిండు సభలో సభను స్వీకరించిన నీ వైపు తిప్పుకున్నా సాయన్నా రాసిన పాటలు మేము కళాకారులం ప్రజా కళాకారులు కలయే మా జీవితం కలలకు మేమంకితం మా జీవన సూత్రంగా బ్రతుకుతం మేము మా కలలు జీవితాంతం బ్రతికుంటయని కలలు నమ్ముకున్న సాయన్నకు పాటతో కన్నీటి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు బొమ్మెర రామ్మూర్తి ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి బహుజన నాయకులు కత్తి నెహ్రూ పూలే ఐడియాలజీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ బహుజన నాయకులు కామేశ్వరరావు తెలంగాణ మరుదశ ఉద్యమకారులు తెలంగాణ శ్రీను, శేషు, పాగ యోనా, ఉద్యమ గాయకులు పమ్మి రవి బొమ్మెర ముత్యం వెంగళ సుధా కుమారి మేడ ముత్తయ్య, ప్రజా కళాకారులు దాసరి రాము, విడియాల లక్ష్మణ్, మిమిక్రీ భద్ర నకిరికంటి వెంకటేశ్వర్లు ప్రజా ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు ప్రజలందరూ పాల్గొని పాటతో కన్నీటి నివాళులు సాయి చందుకు అర్పించినారు

# భవన నిర్మాణ కార్మికుడు బీరకాయల నరసింహ మృతదేహానికి జోహార్లు అర్పించిన ఎఐటియుసి

**మీడియా టుడే, జూన్30/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటిసి సభ్యులు బీరకాయల నరసింహ ఉస్మానియా స్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వారి మృతికి సంతాపముగా ఏఐటీయూసి మోటకొండూరు మండల భవ నిర్మాణ కార్మిక సంఘం తరపున శాలువ కప్పి నివాళులర్పించి వారికి 20,000/- రూపాయలు సంఘం నుండి ఆర్థిక సహాయంగా సంఘం అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్,ఎఐటియూసి మండల కార్యదర్శి కొల్లూరు మల్లేష్, సంఘం సభ్యులు అందరు బీరకాయల నరసింహ మృతదేహానికి జోహార్లు అర్పించారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సభ




**యాచారం,జూన్ 30(మీడియా టుడే)** మండల పరిధిలోనీ నందివనపర్తి గ్రామంలో గ్రామ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సహచర ఉద్యోగులు శ్యాంసుందర్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన అందించిన సేవలు, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన తీరు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.అనంతరం శ్యాంసుందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, ఆయన భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయకుమార్, డిఇ శ్రీనివాస్,ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ శ్రీలత, నవీన్, రాష్ట్ర సెక్రటరీల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీశైలం,మాజీ సర్పంచ్ ఉదయశ్రీ, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోసిపోయిన కోదాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు

**కోదాడ, జూన్ 30 (మీడియా టుడే)-:**




స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో సర్వర్ సమస్య కారణంగా మంగళవారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. స్లాట్ బుకింగ్ కాకపోవడంతో ప్రజలు వెనుదిరిగివెళ్తున్నారు, కోదాడ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం బోసిపోయి కనిపిస్తుంది. ప్రజలు రిజిస్ట్రేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. స్లాట్ బుకింగ్ కాకపోవడంతో దస్తావేజు లేఖరులు ఆరాటపడుతున్నారు. తమ కస్టమర్లు వేరే దస్తావేజు లేఖర్ల వద్దకు వెళ్లకుండా నానా తిప్పలు పడుతున్నారు.

# కుక్కకి అరుదైన డెంటల్ సర్జరీ



**కోదాడ, జూన్ 30 (మీడియా టుడే)-:**

అనంతగిరి మండలం, త్రిపురారం గ్రామానికి చెందిన ఒక జంతు ప్రేమికుని పెంపుడు కుక్క రెండురోజుల క్రితం మూతికి ఏదో జిగట అందడంతో అది వదిలించుకోవడానికి తల విదిలించగా పక్కనే ఉన్న రాయికి మూతి గట్టిగా తగలడం తో ఒక పన్ను పాదులో విరిగి పాదుతో సహా పక్కకి చీలిపోయింది. అసలే పన్ను సున్నితం కావడంతో నొప్పితో రెండు రోజులుగా అన్నం తినడం లేదు. గమనించిన యజమాని వైద్యంకోసం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువచ్చారు. విరిగిన కుక్క దంతాలను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ కుక్కకి మత్తు ఇచ్చి విరిగి చీలిపోయిన దంతం పాదుని సరిచేసి దంతాలను కుట్లతో అతికించి విజయవంతంగా శస్త్రచికిత్స ముగించారు. మూడురోజుల వరకు ద్రవ ఆహారం ఇచ్చి మందులు వాడాలని. రెండువారాల్లో దంతాలు సెట్ అవుతాయి అని అసిస్టెంట్ డైరెక్టర్ యజమానికి సూచించారు. శస్త్రచికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా వినయ్, సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు

# భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సహజ మరణానికి ఐదు లక్షలుకు పెంచాలి**

**పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కి నిధులు విడుదల చేయాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ**




**కోదాడ, జూన్ 30 (మీడియా టుడే)-:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి వెల్ఫేర్ బోర్డు స్కీమును ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే నేరుగా నడిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కోదాడ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం తాసిల్దార్ జి సంతోష్ కిరణ్ గారికి మెమోరెండా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉపయోగము లేని సివిస్సి హెల్త్ టెస్టుల పేరుతో లక్షల రూపాయలు వృధా చేస్తుందని వెంటనే వాటిని రద్దు చేయాలని వారు అన్నారు. కార్మికులు చనిపోతే సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు యాక్సిడెంట్లో చనిపోతే 20 లక్షల రూపాయలు ఇవ్వాలని 55 సంవత్సరాలు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు అన్నారు. లేబర్ కార్యాలయంలో కొన్ని నెలల తరబడి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కి ప్రభుత్వంనిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని , అర్హులైన ఇల్లు లేని భవననిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లును నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు దశలవారీగా కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈయొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు యూనియన్ అధ్యక్షులు పంది కృష్ణ, చంద్రయ్య, ఎం నాగయ్య, పులి శీను, బండి సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, సిద్ధారెడ్డి, సీతారామయ్య, డి శ్రీను, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలి**

**ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి,ఆర్‌డీఓ కృష్ణవేణి**




**ములుగు జిల్లా జూన్30(మీడియా టుడే)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి కృష్ణవేణి అధికారులకు సూచించారు. మంగళవారం ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి కృష్ణవేణి వెంకటాపూర్ మండలంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 1, 7, 10, 15లను సందర్శించి ప్రత్యేక సవరణ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కింద ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందజేయడం, వాటిని సక్రమంగా పూరింపజేయించడం, ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయడం వంటి అంశాలపై బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్యూమరేషన్ ఫారాల ఆన్‌లైన్ ధృవీకరణ, సమర్పణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదు, ధృవీకరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న రికార్డులు, అవసరమైన ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహణను పరిశీలించిన ఆమె, ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో వెంకటాపూర్ మండల తహసీల్దార్ గిరిబాబు, ఎన్నికల విభాగం సిబ్బంది నితీష్, ఆర్ఐ నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.12 కోట్లతో ఏర్పాటు చేసిన ఎమ్మారై మిషన్ ప్రారంభం

**భూపాలపల్లి/ మీడియా టుడేజూన్ 30**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ. 12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక ఎమ్మారై మిషన్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు , వేముల శ్రీనివాస్ , జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ,ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,ఎమ్మారై మిషన్ అందుబాటులోకి రావడం ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని తెలిపారు. ఇప్పటి వరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉన్న అనేక పరీక్షలు ఇకపై జిల్లా కేంద్రంలోనే నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.రూ.12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక ఎమ్మారై మిషన్‌ను జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సేవలను పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మారై మిషన్ ఇచ్చినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# ‘ప్రజల కోసం పోరాడితేనే తెలంగాణలో కమలం వికసిస్తుంది’

**2028లో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యం: నితిన్ నబీన్**

**ఆరు గ్యారంటీలు ఎక్కడ?.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

**స్థానిక ఎన్నికల నుంచే విజయయాత్రకు శ్రీకారం.. శ్రేణులకు దిశానిర్దేశం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 30):** తెలంగాణ భవిష్యత్తు బీజేపీదేనని, రాష్ట్రంలో మార్పు తీసుకురావాలంటే ప్రజల గొంతుకగా మారి క్షేత్ర స్థాయిలో పోరాటాలు ఉద్ధృతం చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఆవుషాపూర్‌లోని రాక్ కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాజకీయంగా వేడెక్కింది. రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నితిన్ నబీన్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో అధికార మార్పు తీసుకురావాలంటే ప్రజల సమస్యలను వీధుల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త ప్రజల గొంతుకగా మారాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య నిరంతరం పోరాడితే 2028లో తెలంగాణలో కమలం వికసించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే విజయయాత్రకు శ్రీకారం చుట్టాలని శ్రేణులకు సూచించారు.

**‘బీజేపీ బలం పెరుగుతోంది’:**

2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి 35 శాతం ఓట్లు రావడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని నితిన్ నబీన్ అన్నారు. 1984లో దేశంలో బీజేపీకి ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నప్పుడు వారిలో ఒకరు తెలంగాణ నుంచే ఎన్నికయ్యారని గుర్తు చేశారు. కమలం తొలిసారిగా వికసించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, ప్రస్తుతం దేశంలోని 22 రాష్ట్రాల్లో బీజేపీ లేదా ఎన్డీఏ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయంటే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసమే కారణమని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే బీజేపీ ఎన్నికల అజెండా అని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం బీజేపీ ప్రభుత్వ ప్రత్యేకత అని, కాంగ్రెస్ మాత్రం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

**‘కాంగ్రెస్ ఏటీఎంగా తెలంగాణ’:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని నితిన్ నబీన్ ఆరోపించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం వంటి హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకత్వానికి ‘ఏటీఎం’గా మారిందని, ప్రజల కష్టార్జిత ధనం ‘ఆర్ఆర్ ట్యాక్స్’ పేరుతో ఢిల్లీకి వెళ్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతుల కోసం పనిచేస్తోందని పేర్కొంటూ, రాష్ట్రంలోని 30 లక్షలకు పైగా రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, 33 లక్షలకు పైగా కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేశామని తెలిపారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేవలం రాజకీయ లక్ష్యం కాదని, పార్టీ పునాదుల కోసం త్యాగాలు చేసిన కార్యకర్తల ఆకాంక్ష అని పేర్కొన్నారు. జిల్లా నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్‌తో పాటు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

## చిలుక మధుసూదన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,జూన్30(మీడియా టుడే)** అనాజ్‌పూర్ గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమాన్ని మంగళవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటికి వచ్చే బిఎల్ఓ/బిఎల్ఎలకు అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. రెండు కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని తెలిపారు.బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసి, తప్పులు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు రాంరెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, బాలకృష్ణ గౌడ్,కవిత మహేందర్,భరత్ కుమార్, అరవింద్, నాయకులు, బీఎల్ఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 30**



:రాష్ట్ర ?ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సిఎస్ సంజయ్ జాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, పరిపాలనాంశాలపై చర్చించారు.

## నందివనపర్తిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**గ్రామంలో మట్టి రోడ్డు కనిపించవద్దు.. అవసరమైతే అదనపు నిధులు**

**పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి**

**యాచారం,జూన్30(మీడియా టుడే)**



మండలం నందివనపర్తి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ గ్రామస్థులు, మండల నాయకులు తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పాఠశాలను టీపీఎస్‌గా మార్చాలని వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే వచ్చే విద్యా సంవత్సరం తర్వాత దీనిపై దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామంలోని సమస్యలపై అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నందివనపర్తిలో మట్టి రోడ్లు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు నిధులు కేటాయిస్తానని చెప్పారు.అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీశైలం, గ్రామ వార్డు సభ్యులు,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, యూత్ సభ్యులు ,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ 60 డివిజన్ లో

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూన్ 30,**



ప్రజా పాలన ప్రభుత్వంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో మన మహేశ్వరం ఇంచార్జ్ ఎశ్రీతీ గారి సూచన మేరకు ఈరోజు మన 60 డివిజన్ లో గల శ్రీ సాయి కృప నగర్ కమిటీ హాల్ వద్ద నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బసి గూడెం బల్వంత్ రెడ్డి గారు జయభారత్ నగర్ కాలనీ వాసులు కైలాసం గారు , వెంకటయ్య గారు మరియు తీజూ లు భాగ్యలక్ష్మి గారు, భవాని గారు మహిళలు పాల్గొని ఇందిరమ్మ చీరలు తీసుకోవడం జరిగింది.

## పార్టీ సభ్యులకు అండగా -యెన్నం శ్రీనివాస్ రెడ్డి.


**మహబూబ్‌నగర్. జూన్30(మీడియా టుడే):-**



మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రవికిషన్ రెడ్డి తల్లి గారైన శారదమ్మ దశదిన కర్మ మహబూబ్ నగర్ నగరం లోని శ్రీనివాస కాలనీలోని వారి స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. స్వర్గీయ కట్టా శారదమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ సభ్యుల కు పార్టీ అండగా ఉంటుంది అని వారుతెలిపారు.ఎమ్మెల్యేతోపాటు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, అమరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక విలేకరిని పరామర్శించిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న (వార్త దినపత్రిక) విలేఖరి అలుగుల వెంకటరెడ్డి గారిని (30-6-2026) రోజున అనుముల మండలం కొత్తపల్లి గ్రామం లోని వారి స్వగృహంలో వారిని పరామర్శించి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, హాలియా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి

## ప్రభుత్వ సేవలనుంచి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 30**




జయశంకర్ భూపాలపల్లిలోని ఐ.డి.ఓ.సి.లో మంగళవారం ప్రభుత్వ సేవల నుంచి పదవీ విరమణ పొందిన మొహమ్మద్ అబ్దుల్ అలీమ్, సబ్ యూనిట్ ఆఫీసర్ గౌరవార్థం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అలీమ్ కుటుంబ సభ్యులు, వైద్యాధికారులు, కార్యక్రమాధికారులు, సహచరులు, మిత్రులు, మినిస్టీరియల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది హాజరై, ఆయన అంకితభావంతో చేసిన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. మధుసూదన్ రావు మాట్లాడుతూ మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ తన ఉద్యోగ జీవితమంతా చూపిన నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో కూడిన సేవలను ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.డా. ఎం. కొమరయ్య మాట్లాడుతూ అలీమ్ అ... అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగి అని, ఆరోగ్య శాఖకు ఆయన అందించిన విలువైన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రశంసించారు .ఈకార్యక్రమంలోలో డా. శ్రీదేవి, డా. సందీప్, డా. నాగరాణి, కె. ప్రసాద్, ఎం.డి. ఫైజ్‌మొహియుద్దీన్, ఎస్‌కె. హసన్, సాజిద్ హుస్సేన్, ఎస్‌కె. జమాల్ ఉద్దీన్, శ్రీదేవి, రేష్మాతో పాటు ఆరోగ్య శాఖకు చెందిన ఇతర అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.కార్యక్రమం చివరలో మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, ప్రశాంతమైన పదవీ విరమణ జీవితం కలగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల మన్ననలే ప్రభుత్వ ఉద్యోగికి అసలైన సంపద

**విధి నిర్వహణలో చేయగలిగినంత మేలు చేయాలి: కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**

**పదవీ విరమణ పొందిన నలుగురు ఉద్యోగులకు ఘన సన్మానం**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 30):**
ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజలకు నేరుగా సేవలందిస్తూ, వారికి అవసరమైన సమాచారం, చేతనైన సహాయం అందిస్తే వారు జీవితాంతం గుర్తుంచుకుంటారని, ప్రజల మన్ననలే ప్రభుత్వ ఉద్యోగికి అసలైన సంపద అని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమణమూర్తి, కలెక్టర్ క్యాంపు క్లర్క్ (సీసీ) బాల భాస్కర్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్ సుభాష్ రెడ్డి, కలెక్టరేట్ ఆఫీస్ సబార్డినేట్ జర్మియాజ్ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,... ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో ప్రజలకు చేయగలిగినంత మేలు చేయాలని సూచించారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్లకు సంబంధించి 30 నుంచి 40 వేల వరకు దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా హౌసింగ్ పీడీ రమణమూర్తి ఎంతో ఓర్పుతో, నిబద్ధతతో కృషి చేశారని కొనియాడారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే ప్రక్రియలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. నలభై ఏళ్లకు పైగా ప్రభుత్వ సేవలందించిన రమణమూర్తి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ, తన అభిరుచులకు అనుగుణంగా జీవితాన్ని ఆనందంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ క్యాంపు క్లర్క్ బాల భాస్కర్ అధికారులకు, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ, సందర్శకులతో ఎంతో ఓపికగా మాట్లాడి సమన్వయం చేసేవారని ప్రశంసించారు. తనతో ఇప్పటివరకు పలువురు క్యాంపు క్లర్కులు పనిచేసినా, వారిలో బాల భాస్కర్ అత్యుత్తమంగా విధులు నిర్వర్తించారని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పదవీ విరమణ పొందిన నలుగురు ఉద్యోగులను కలెక్టర్ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల జీవితాలు ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతత, విజయాలతో నిండాలని ఆకాంక్షించారు.

## గాంధీనగర్లో అంబేద్కర్ ఫ్లెక్సీ నీ ట్రాక్టర్ తో పడేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**అంబేద్కర్ సంఘ నాయకులు**

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 30**
గణపురం మండలం గాంధీనగర్ గ్రామం లో పరకాల భూపాల్ పల్లి ఘనపురం జంక్షన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది ఆ ఫ్లెక్సీని ఆదివారం జూన్ 29 రోజు నా మంకు శ్రీకాంత్ తండ్రి రమేష్ గాంధీనగర్ యాదవ కులానికి చెందిన వ్యక్తి ట్రాక్టర్ తో అతివేగంగా వచ్చి అంబేద్కర్ ఫ్లెక్సీ కి ఢీకొట్టడం జరిగింది మొదటిసారి ఫ్లెక్సీ కింద పడకపోతే రెండవసారి ట్రాక్టర్ రివర్స్ గా వెళ్లి వేగంగా వచ్చి ఢీ కొట్టి అంబేద్కర్ నీ అవమానపరచడం జరిగింది అందుకు నిరసనగా ఈరోజు గాంధీనగర్ సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన తెలుపడం జరిగింది ఒక బీసీ బిడ్డ అయి ఉండి అంబేద్కర్ గురించి వారు రాసిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల స్వేచ్ఛ రిజర్వేషన్లు ట్రాక్టర్ కొనుక్కొని నీ పని నువ్వు చేసుకుంటూ స్వేచ్ఛగా బ్రతుకుతున్నావంటే వారు పెట్టిన భిక్ష అని గుర్తు చేశారు మంకు శ్రీకాంత్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలని నిరసన తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ డి.ఎస్.పి జిల్లా నాయకులు కండె రవి గణపురం అంబేద్కర్ అధ్యక్షులు తిక్క సంపత్ కోడెపాక అనిల్ మైనారిటీ నాయకులు సైదులు పసుల రవి మేకల ఓంకార్ మండల్ నాయకులు



కుర్రి స్వామి బెక్కం స్వామి బోట్ల స్వామి సెగ్గం అనిల్ బొచ్చు అభిషేక్ ఆటో గోవిందు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## నిస్వార్థంగా సేవ చేస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ




**నిజామాబాదు జూన్ 30 (మీడియా టుడే ప్రతినిధి):**
ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యూవీ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ నందు నిర్వహించిన సేవా కార్యక్రమానికి ప్రముఖ సమాజ సేవకులు మూత గంగాకిషన్ ముఖ్య అతిథిగా విచ్చేసి సంస్థకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంపదకు అసలైన గౌరవం,అది మానవత్వాన్ని నిలబెట్టినప్పుడే లభిస్తుంది. నిస్వార్థంగా సేవ చేస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ కి చేయూతనివ్వడం దాతృత్వం మాత్రమే కాదు సమాజం పట్ల మన బాధ్యత. ఇందూరు యువత చేస్తున్న సేవలు కేవలం కార్యక్రమాలు కావు అవి మానవత్వాన్ని సజీవంగా ఉంచే ఉద్యమం అని అన్నారు.అనంతరం యూవీ ఫౌండేషన్ ఫౌండర్ దొడ్డి సుజన్ కుమార్ మాట్లాడుతూ... సేవ చేసే చేతులను బలపరచడం అంటే సమాజ భవిష్యత్తును బలపరచడమే. ఇలాంటి సేవా ప్రస్థానాలకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పేర్కొన్నారు.ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు డా: మద్దూకూరి సాయిబాబు మాట్లాడుతూ... "సేవ మా అభిరుచి కాదు మా ఆత్మసాక్షి. అనాథకు చివరి గౌరవం దక్కే వరకు,ఆకలికి అన్నం చేరే వరకు, ఆపదలో ఉన్న మనిషికి భరోసా లభించే వరకు మా ప్రయాణం ఆగదనీ అన్నారు "సేవ ఒక వ్యక్తిని గొప్పవాడిని చేస్తుంది... దాతృత్వం ఒక సమాజాన్ని గొప్పదాన్ని చేస్తుంది. సేవకు తోడుగా నిలిచే ప్రతి చేయి, మానవత్వానికి శాశ్వతమైన బలస్తంభం"అని అన్నారు.అనంతరం మూత గంగా కిషన్ ను ఇందూరు యువత కార్యవర్గం ఘనంగా సన్మానించారు.ఆ తర్వాత ఇందూరు యువత కార్యాలయాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్,కార్యదర్శి రచర్ల రాజేష్ శర్మ, మద్ది గంగాధర్, సుజాత రెడ్డి, దారం గంగాధర్,కొండా నాగేందర్, బొడ హనుమండ్లు , దర్శనం రాజు, మరియు యూవీ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# చరిత్రకు చిరునామా విద్యార్థులకు స్ఫూర్తి

**- హిస్టరీ లెక్చరర్ సోమన్న సార్‌కు ఘన వీడ్కోలు - దశాబ్దాల విద్యాసేవకు గౌరవ వందనం**




**వికారాబాద్ మీడియా టుడే జూన్ 30 :-**
వికారాబాద్‌లోని శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన సోమన్న సార్ ఈరోజు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వీడ్కోలు సభలో అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.విద్యార్థులకు చరిత్ర పాఠాలను బోధించడమే కాకుండా, జీవిత విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన కల్పించిన ఆదర్శ అధ్యాపకుడిగా సోమన్న సార్ ప్రత్యేక గుర్తింపు పొందారు. తరగతి గదిలో ఆయన బోధన, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత, సమాజం పట్ల ఉన్న బాధ్యతాభావం అనేక మంది విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకంగా నిలిచాయి.తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవం గురించి విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించడంలో ఆయన తన వంతు పాత్రను పోషించారు. ఆయన చేసిన విద్యాసేవలు, సమాజానికి అందించిన స్ఫూర్తిదాయకమైన సేవలు చిరస్మరణీయమని సభలో పలువురు కొనియాడారు.పదవీ విరమణ అనంతరం కూడా తన అనుభవంతో సమాజానికి, విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, దీర్ఘాయుష్షుతో కూడిన జీవితం కలగాలని సభలో పాల్గొన్న వారంతా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు అవగాహన కలిగి ఉండాలి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 30:**
నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఎస్పి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి, నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, కార్యాలయ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది యూనిఫాం నీట్ టర్న్అవుట్‌తో ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు



అందించాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణలో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులపై ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ సీఐ సుధాకర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్సైలు సుధీర్ రావు, గీత, రాజు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాకు యువకుడు బలి.. నెక్కొండలో ఉద్రిక్తత

**సునీల్ మృతదేహంతో రోడ్డుపై కుటుంబ సభ్యుల ధర్నా**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 30,మీడియా టుడే.**
నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సోల్లేటి సునీల్ మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొని మృతి చెందిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. యువకుడి మృతదేహంతో కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నాకు దిగగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే–నర్సంపేట మాజీ శాసనసభ్యుడు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి మృతుడు సునీల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు.–“మట్టి మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది”నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామ పరిసరాల్లో గత కొన్ని నెలలుగా చెరువుల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆయన ఆరోపించారు.“సునీల్ మృతి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం”–సునీల్ మృతి సాధారణ ప్రమాదం కాదని, అక్రమ మట్టి రవాణాను అడ్డుకోకపోవడం వల్ల జరిగిన ప్రభుత్వ వైఫల్యమని పేర్కొన్నారు. ఈ ఘటనకు స్థానిక ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అక్రమ మట్టి దందాతో ప్రజల ప్రాణాలకు ముప్పు–అక్రమ మట్టి, మొరం రవాణా కోసం భారీ టిప్పర్లు నిరంతరం తిరుగుతున్నాయని, రహదారులపై ప్రయాణించే ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే అక్రమ మట్టి దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.–రహదారులు శిథిలం.. ప్రమాదాలకు కారణం–అక్రమ మట్టి రవాణా కారణంగా ప్రభుత్వ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, గుంతలతో నిండిపోయిన రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏ వాహనం ఎటు వస్తుందో తెలియని పరిస్థితుల్లో మొరం లోడుతో వస్తున్న టిప్పర్ సునీల్ ప్రాణాలను బలిగొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.–అధికారులపై ఆరోపణలు–అక్రమ మట్టి దందాకు సంబంధించి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. నెక్కొండలో మట్టి అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.–సమగ్ర విచారణకు డిమాండ్–సునీల్ మృతి ఘటనపై న్యాయపరమైన విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

**నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో వర్చువల్‌గా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం**

**లిరైతు భరోసా సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 30**
సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు
ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత నిస్తుందని, అందులో భాగంగానే ఇటీవల విత్తనమేళాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం హైదరాబాదు నుంచి ప్రతి రైతుకు ఎకరానికి రూ.12000 పంట పెట్టుబడి సాయంను వారి ఖాతాల్లో జమ చేసే రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు భరోసా విడుదల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డివిజన్ స్థాయి అధికారి, మండల స్థాయి అధికారి , ఏఈవోలు తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రైతులతో కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, పలు శాఖల ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి రైతు భరోసా కార్యక్రమంలో తమ ప్రసంగాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఈ వేదికగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలు,ఆయిల్ ఫాం పంటల నిర్వహణ, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను పిపిటి ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏ డి ఏ సంధ్య,



ఏవో దీపిక, టెక్నికల్ శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామ సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల నిరాహార దీక్షకు హెచ్ఎంఎస్ సంపూర్ణ మద్దతు

**- అధికారులు--కార్మికులు కలిసి పోరాడితేనే సింగరేణి పరిరక్షణ: కోడిపల్లి శ్రీలత**




**మణుగూరు, జూన్ 30(మీడియా టుడే):**

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జమీూూ×) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు హెచ్ఎంఎస్ (నమీూ) మణుగూరు బ్రాంచ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దీక్షల రెండో రోజున నిరసన శిబిరాన్ని సందర్శించిన హెచ్ఎంఎస్ నాయకులు అధికారులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత మాట్లాడుతూ, అధికారుల సంఘం చేపట్టిన నిరాహార దీక్ష పూర్తిగా న్యాయమైనదేనని అన్నారు. అధికారులకు రావాల్సిన పే అప్‌గ్రేడేషన్, పదోన్నతి విధానం, ఇతర సర్వీస్ బెనిఫిట్స్‌ను యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.54 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వ నిర్ణయాల ప్రభావంతో సింగరేణి సంస్థతో పాటు అధికారులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మిక హక్కులు కూడా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణి సంస్థకు అధికారులు, కార్మికులు రెండు కళ్లలాంటివారని, సంస్థ అభివృద్ధి, పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం ఇరు వర్గాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు హెచ్ఎంఎస్ యూనియన్ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

# నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు అవగాహన కలిగి ఉండాలి





**రాయికల్–మీడియా టుడే–జూన్ 30:**
నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఎస్పి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి, నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, కార్యాలయ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది యూనిఫాం నీట్ టర్న్‌అవుట్‌తో ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణలో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులపై ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ సీఐ సుధాకర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్సైలు సుధీర్ రావు, గీత, రాజు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం-సిఎం రేవంత్ రెడ్డి

**రాయికల్–మీడియా టుడే–జూన్ 30:**
రాయికల్ మండలం అల్లిపూర్ రైతు వేదికలో మంగళవారం వానాకాలం 2025--26 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతు భరోసా నిధులను జమ చేసే కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించగా....ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో రైతులు ప్రత్యక్షంగా వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రైతు సంక్షేమం రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.....రైతులు సాగు పనులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రారంభించేందుకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఎంతో



ఉపయోగకరమని... .వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పంటల సాగు, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, తహసీల్దార్ నాగార్జున, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసింగ్ మరింత పటిష్టం చేయాలి

**ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను కమిషనర్ సందర్శించిన**

**ఫ్యూచర్ ఫీచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి**

**నేరాల నియంత్రణే లక్ష్యం.. పనితీరుపై సమీక్ష**



**ఇబ్రహీంపట్నం, జూన్ 30(మీడియా టుడే)**
ఫ్యూచర్ ఫీచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, కేసుల్లో స్వాధీనం చేసిన వాహనాలు, సిబ్బంది క్వార్టర్స్, బ్యారక్స్, సీసీటీవీ కమాండ్ కంట్రోల్ రూమ్, రికార్డు రూమ్‌లను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు సీఐ మహేందర్ రెడ్డి, సిబ్బందిని అభినందించారు. గత సంవత్సరం క్రైమ్ కేసులు, ప్రస్తుత ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కూడా ప్రజలకు చట్టాలు, నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఇబ్రహీంపట్నం పరిధిలోని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపి మహేశ్వరం నారాయణరెడ్డి, ఏసిపి ఇబ్రహీంపట్నం రాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ తాగి మహిళ మృతి


**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 30 :**



ఆర్మూర్ పట్టణంలోని కె.వి.ఆర్ కాలనీ లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు యాసిడ్ తాగి మరణించారు. వివరాల్లోకి వెళితే కామిని గౌతమి భర్త రాజు, వయసు 37 సం: వృత్తి: టీచర్ కె.వి.ఆర్ కాలనీ లో గత కొంత కాలంగా మానసిక ఒత్తిడి వలన అనారోగ్యానికి గురి కావడం జరిగింది. తన భర్త అయిన పల్దె రాజు ఎన్ని ఆసుపత్రులు చూపించినా తన ఆరోగ్యం లో మార్పు రాలేదు తను ఎప్పుడూ నేను చనిపోత అని భర్తకు చెప్తూ ఉండేది. తేదీ: 28 జూన్ మధ్యానం 2:30 నిమిషాల సమయంలో మృతురాలి భర్త బయటకి వెళ్లి వచి చూసే సరికి తన భార్య అపస్మారక స్థితి లో ఉండటం చూసి పక్కన ఉన్న యాసిడ్ బాటిల్ చూడగా అది తాగినట్లు తెలుసుకొని వెంటనే ఆసుపత్రి కి తీసుకెళ్లగా నిజామాబాద్ లోని మెడికవర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ 30 జూన్ మంగళవారం నాడు మరణించింది. విషయము పైన మృతురాలు భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు





**రాయికల్–మీడియా టుడే–జూన్ 30:**
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాఘవులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు. సీటు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, నాగరాజు, పద్మజ, తిరుమల గంగాధర్, శివానందం, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ లు అభినందించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన



**రాయికల్–మీడియా టుడే–జూన్ 30:**
రాయికల్ పట్టణంలోని విఎస్ గార్డెన్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత మంగళవారం బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆశించిన ఫలాలు అందించడం లేదని అన్నారు. సార్ ప్రక్రియ జూలై 25 వరకు జరుగుతుందని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి చేసే దిశగా పని చేయాలని దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి సికె రెడ్డి, వైస్ చైర్పర్సన్ సౌజన్య, సర్పంచులు నల్ల స్వామిరెడ్డి, గుమ్మడి సంతోష్, గంగాధర్, నాయకులు గోపి మాధవి రాజిరెడ్డి, అనిల్, బర్కం మల్లేశం, రమేష్, ఎద్దండి భూమారెడ్డి, రాణి సాయి, గంగాధర్, రాకేష్ నాయక్, బత్తిని భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యం

**- నితిన్ నబీన్ తో గాదె రాంబాబు**

**మరిపెడ,జూన్30**
:హనంకొండలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ బీజేపీ భారీ బహిరంగ సభ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను బీజేపీరాష్ట్రనాయకుడు గాదెరాంబాబుమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం,ప్రస్తుత రాజకీయపరిస్థితులు,భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు కొద్దిసేపు చర్చించినట్లుగాదెరాంబాబుతెలిపారు.తెలంగాణలోరానున్నరోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమనే విశ్వాసాన్ని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వ్యక్తం చేశారని ఆయన చెప్పారు.ఆ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేస్తే తెలంగాణలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని నితిన్ నబీన్ పేర్కొన్నట్లు రాంబాబు తెలిపారు.జాతీయఅధ్యక్షుడుఇచ్చినమార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా నిరంతరం పనిచేస్తామని గాదె రాంబాబు స్పష్టం చేశారు.